# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 10 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 129/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఆర్‌బీఐ బూస్ట్.. నాలుగో రోజూ లాభాల్లో సూచీలు

## నమో ప్రభుత్వానికి...
# 11 ఏళ్లు..

గర్విస్తున్నానంటూ ప్రధాని మోదీ సంచలన ట్వీట్..

- ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది
- గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం
- 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది
- సుపరిపాలన, అభివృద్ధిపై ఎన్డీఏ సర్కార్ దృష్టిపెట్టింది
- 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయి
- సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం..
- అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం
- ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించాం
- గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయి
- సుపరిపాలన - పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించాం : ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. ..2వ పేజీలో



## జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు
# అరెస్ట్..!


సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళ



లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని కేవీఆర్ ఇంటికి వెళ్లిన విజయవాడ పోలీసులు.. సోమవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు అక్కడికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. కాగా.. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కొమ్మినేనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో ఏపీ పోలీసులు జర్నలిస్ట్ కొమ్మినేనిని హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చర్చ సందర్భంగా చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేశారు. కొమ్మినేనితోపాటు జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపైనా పోలీసులు కేసులు నమోదు చేశారు. 79, 196(1), 353(2), 299, 356(2), 61(1) BNS, 67 ITA-2008, 3(1)(U), SC, ST POA Act సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## అన్ని నియోజవర్గాల్లో...
# ఎంఎస్ఎంఈల ఏర్పాటు
: చంద్రబాబు

**అమరావతి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ



ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. "టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో

2

## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో మరో
# ముందడుగు

కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకు ఉన్న అన్ని మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశిత ప్రాంతాలను పరిశీలన

46.23 కి.మీ మెట్రో రైలు ప్రాజెక్టులో మొత్తం 43 స్టేషన్లు ఉంటాయి

మొదటి దశకు సుమారు రూ. 11వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా

**విశాఖపట్నం:** విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టు కోసం



నిర్దేశించిన ప్రాంతాలను మెట్రో రైల్ అధికారులు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు

## శాఖల కేటాయింపుపై...
# మల్లగుల్లాలు..!!

అధిష్ఠానంతో సీఎం సంప్రదింపులు.. శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది

- మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చలు
- పెద్ద మొత్తంలో శాఖలలో మార్పులు, చేర్పులు
- మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపులపైనా చర్చించే అవకాశముంది
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం
- శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది

**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపులపైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది.



## ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం
# క్షమించరాని నేరం

భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణం

- ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివి
- ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారు..
- భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవి..
- ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరం
- బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**అమరావతి:** అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్య నాయుడు కోరారు.



## భారత్‌తో కలిసి పనిచేసేందుకు...
# ఆసక్తిగా ఉన్నాం..!!

భారత్ చేపట్టిన ఐదోతరం యుద్ధ విమానాలకు ఇంజిన్లు సరఫరా చేసేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు అమెరికాకు చెందిన జీఈ సంస్థ పేర్కొంది.

యుద్ధ విమానాల ప్రాజెక్టు కోసం ఇంజిన్లను తయారుచేసేందుకు తమ సంస్థ ఆసక్తి ఉంది

- ఈ ప్రాజెక్టుతో పాటు ఆమ్కాకు ఇంజిన్లు అందించే కాంట్రాక్టు కోసం పోటీపడతాం
- పౌర, మిలిటరీ వైమానిక రంగ కార్యకలాపాల్లో భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తున్నాం
- తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ కోసం ఎఫ్-404 ఇంజిన్ల సరఫరాను వేగవంతం చేస్తాం
- వాస్తవానికి వీటి సరఫరాల్లో ఇప్పటికే చాలా జాప్యం నెలకొంది
- భారత్ మొత్తం 99 ఇంజిన్లు ఆర్డర్ పెట్టగా.. మార్చి నాటికి కేవలం ఒకటి మాత్రమే అందించింది
- విడిభాగాల సరఫరాలను పెంచేందుకు మా సప్లయర్స్‌తో కలిసి పనిచేస్తున్నాం..
- ఈ ఏడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే.. ఏప్రిల్-మే నెలల్లో పురోగతి సాధించాము
- భారత్‌లో తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాణిజ్య విమానాల నిర్వహణ,
- మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం..
- ఉత్పాదక శక్తికి ఉన్న పరిమితుల వల్ల వైమానిక దళ, వాణిజ్య విమానాల డెలివరీల్లో జాప్యం
- ప్రస్తుతం జీఈ సంస్థ భారత్ విమానాల్లో 1,400 ఇంజిన్లను వాడుతుంది..: జీఈ సీఈవో

2 లో

భారత్ చేపట్టిన ఐదోతరం యుద్ధ విమానాల ప్రాజెక్టు కోసం ఇంజిన్లను తయారుచేసేందుకు తమ సంస్థ ఆసక్తిగా ఉన్నట్లు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో పాటు ఆమ్కా (అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్)కు ఇంజిన్లు అందించే కాంట్రాక్టు కోసం పోటీపడతామని పేర్కొన్నారు. పౌర, మిలిటరీ వైమానిక రంగ కార్యకలాపాల్లో భారత్‌ను ఓ ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తున్న



ట్లు తెలిపారు. ఇప్పటికే తేజస్ మార్క్-1ఏ ఫైటర్ జెట్ కోసం ఎఫ్-404 ఇంజిన్ల సరఫరాను వేగవంతం చేస్తామని జీఈ సంస్థ చెప్పింది. వాస్తవానికి వీటి సరఫరాల్లో ఇప్పటికే చాలా జాప్యం నెలకొంది. భారత్ మొత్తం 99 ఇంజిన్లు ఆర్డర్ పెట్టగా.. మార్చి నాటికి కేవలం ఒకటి మాత్రమే అందించింది. అనుకున్న దానికంటే రెండేళ్లు జాప్యం జరిగింది. దీనిపై జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారీ కల్ప్ మాట్లాడుతూ "విడిభాగాల సరఫరాలను పెంచేందుకు మా సప్లయర్స్‌తో కలిసి పనిచేస్తున్నాం. ఈ ఏడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే.. ఏప్రిల్-మే నెలల్లో పురోగతి సాధించాము" అని ఓ ఆంగ్లపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. భారత్‌లో తమకు అనుకూల

సూర్య



# నమో ప్రభుత్వానికి 11 ఏళ్లు..

**గర్విస్తున్నానంటూ ప్రధాని మోదీ సంచలన ట్వీట్..**

**ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది...గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం**

**'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది....సుపరిపాలన, అభివృద్ధిపై ఎన్డీఏ సర్కార్ దృష్టిపెట్టింది**

**11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయి...సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం..**

**అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం...ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించాం**

**గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయి..సుపరిపాలన - పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించాం : ప్రధాని మోదీ**

**ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.**

ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై ఎన్డీఏ సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్టి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళు తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు 11 YearsOfSeva హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు. గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను నెరవేర్చా యన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొం డు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చా యని.. ఇవి 'జీవన సౌలభ్యాన్ని' పెంచాయని మోదీ పేర్కొ న్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచా రం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. సుపరిపాలన – పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. గత 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం చూపుతున్నాయని, వ్యవసాయ సమాజానికి గౌరవం, శ్రేయస్సులో ఇది ఒక ముఖ్యమైన దశ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. వీటిని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా అభివర్ణించారు. కనీస మద్దతు ధర నిరంతరం పెరుగుతుండటం వల్ల, దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు తమ పంటలకు న్యాయమైన ధరలను పొందడమే కాకుండా, వారి ఆదాయంలో పెరుగుదలను కూడా అనుభవిస్తున్నారని ప్రధానమంత్రి తెలిపారు. దేశంలోని కష్టపడి పనిచేసే రైతులకు సేవ చేయడం తన ప్రభుత్వానికి లభించిన గౌరవమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గత 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు రైతుల శ్రేయస్సును పెంచడమే కాకుండా వ్యవసాయ రంగం మొత్తం పరివర్తనకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. "రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి" అని మోదీ అన్నారు.




## భారత్‌తో కలిసి పనిచేసేందుకు
# ఆసక్తిగా ఉన్నాం ..!!

**(మొదటిపేజి తరువాయి)** పరిస్థితులు ఏర్పడినప్పుడు వాణిజ్య విమానాల నిర్వహణ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి తేజస్ ఎంకే-1ఏ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యంపై ఇప్పటికే పలుమార్లు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్పాదక శక్తికి ఉన్న పరిమితుల వల్ల వైమానిక దళ, వాణిజ్య విమానాల డెలివరీల్లో జాప్యం చోటుచేసుకొంటోంది. ప్రస్తుతం జీఈ సంస్థ భారత్ విమానాల్లో 1,400 ఇంజిన్లను వాడుతుంది. వీటిల్లో చిన్న, పెద్ద విమానాలు ఉన్నాయి. భవిష్యత్తులో వీటి సంఖ్య 2,500కు చేరవచ్చు.

## అన్ని నియోజవర్గాల్లో...
# ఎంఎస్ఎంఈల ఏర్పాటు

**(మొదటిపేజి తరువాయి)** అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.



## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో...
# మరో ముందడుగు

**(మొదటిపేజి తరువాయి)** పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకు ఉన్న అన్ని మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశిత ప్రాంతాలను పరిశీలించినట్లు చెప్పారు. 46.23 కి.మీ మెట్రో రైలు ప్రాజెక్టులో మొత్తం 43 స్టేషన్లు ఉంటాయని చెప్పారు. మొదటి దశకు సుమారు రూ. 11వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.

# సూది లేకుండానే రక్త పరీక్షలు..

**ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..**

**భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది.**



వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్‌ల నుండి మొబైల్ ఫోన్‌ల నుండి CT, MRI మెషీన్‌ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్ట్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమృత్ స్వస్త్ భారత్‌తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్‌బీఐ బూస్ట్.. నాలుగో రోజూ లాభాల్లో సూచీలు

**స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 256 పాయింట్లు, నిఫ్టీ 100 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయం సూచీలకు బూస్ట్ ఇచ్చింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. దీనికితోడు భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి, అమెరికాలో మెరుగైన జాబ్ డేటా, అమెరికా- చైనా మధ్య జరగబోయే వాణిజ్య చర్చల్లో సానుకూల నిర్ణయం వెలువడవచ్చన్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,100 ఎగువన స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం 82,574.55 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,188.99) లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,669 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 100 పాయింట్లు లాభంతో 25,103.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 3340 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# రాష్ట్రంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు

**మీడియా మీద కక్షసాధింపులు**

**కొమ్మినేని అరెస్ట్ పత్రికాస్వేచ్ఛపై దాడి**

**రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి సంస్థలపై దాడులు**

**రెడ్‌బుక్ రాజ్యాంగంలో మీడియాకు రక్షణ లేదు**

**శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం విఫలం**

**పాలనా వైఫల్యాని కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్**

**వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజం**

**నెల్లూరు జూన్ 9 సూర్య న్యూస్ :** కూటమి పాలనలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితిలు కనిపిస్తున్నాయని వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మీడియాపై సీఎం చంద్రబాబు కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షిటీవీ డిబేట్‌లో పాల్గొన్న జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను ఒక ప్రణాళిక ప్రకారం వివాదంగా మార్చి, సంబంధం లేని సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయడం చూస్తుంటే పత్రికా స్వేచ్ఛను ఈ రాష్ట్రంలో పూర్తిగా తుడిచిపెడుతున్నారనే విషయం అర్థమవుతోందని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేన్నారంటే.ప్రజాసమస్యలను మీడియా చానెల్స్ లైవ్ డిబేట్ల ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుంటాయి. ఈ డిబేట్‌లో సమకాలీన సమస్యలను మేధావులతో చర్చిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో విశ్లేషకులు అసందర్భంగా మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే సరిచేసుకోవడం, కొన్ని సందర్భాల్లో వాటికి క్షమాపణలు చెప్పడం కూడా చూస్తున్నాం. ఇదే క్రమంలో ఈనెల ఆరో తేదీన సాక్షిటీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు ఒక ఆంగ్ల పత్రికలో ప్రచురితమైన కథనాన్ని ఉటంకిస్తూ దేశంలో సెక్స్ వర్కర్ల సంఖ్యలో కర్ణాటక ప్రథమ స్థానంలో ఉంటే, ఏపీ రెండో స్థానంలో ఉందని మాట్లాడారు. మన రాష్ట్రం గొప్పగా ఉందని పాలకులు చెబుతున్నారు, సెక్స్ వర్కర్లు ఇక్కడ ఎక్కువగా ఉన్నారు, దీనిని కంట్రోల్ చేయాలనే దోరణితో ఆయన మాట్లాడారు. వెంటనే ప్రజంటేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఆయన వ్యాఖ్యలను వారించారు. ఇలాంటి పదాలు మాట్లాడటం గౌరవంగా ఉండదు అని అడ్డు చెప్పారు. దీనిపై కొందరు కావాలనే రాద్ధాంతం చేస్తుండటంతో అటు సాక్షిటీవీ యాజమాన్యం, ఇటు వైయస్‌ఆర్‌సీపీ కూడా దీనిని ఖండించింది. మహిళల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని చాలా స్పష్టంగా వెల్లడించింది.

**పథకం ప్రకారం రాద్ధాంతాన్ని సృష్టించారు:-** టీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడిన మాటలను ఏడో తేదీన ప్రజల్లోకి తప్పుగా తీసుకుని వెళ్లి, రెచ్చగొట్టే దోరణితో టీడీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేసేందుకు తెగబడింది. దీనిలో భాగంగానే ఏడో తేదీ సాయంత్రం 3.09 గంటల సమయంలో మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ లో దీనిపై పోస్ట్ పెట్టారు. వెంటనే టీడీపీ కార్యకర్తలు నిరసనలు, ఆందోళనలకు దిగారు. అదే రోజు ఈ వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు తన మాటలకు క్షమాపణలు చెప్పారు. ఆ తరువాత 8వ తేదీన టీడీపీకి చెందిన సోషల్ మీడియా ఈ అంశాన్ని సాక్షిటీవీ యాజమాన్యానికి, వైయస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మకి ఆపాదిస్తూ అత్యంత దారుణంగా వ్యక్తిత్వ హననంకు పాల్పడింది. తరువాత సీఎం చంద్రబాబు స్పందిస్తూ కృష్ణంరాజు వ్యాఖ్యలను తాను సహించను, చర్యలు తీసుకుంటానంటూ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం, తరువాత ట్విట్టర్‌లో స్పందించారు.

**వైయస్ జగన్‌పై విషం చిమ్మిన విషయం మరిచిపోయారా..?**

టీడీపీకి చెందిన సోషల్ మీడియాలో వైయస్ జగన్, ఆయన కుటుంబంపై ఎటువంటి విషపూరితమైన ప్రచారం చేశారో అందరికీ తెలుసు. తెలుగుదేశంకు అనుకూలమైన పత్రికల్లో ఆయన కుటుంబంపై దారుణమైన కథనాలను ప్రచురించారు. అయినా ఏ ఒక్కరిపైనా ఆయన కక్షసాధింపులకు పాల్పడేందుకు ప్రయత్నించలేద?. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. కానీ నేడు కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారం పనిచేస్తోంది. ప్రతిపక్షంలోని ప్రతి ఒక్కరినీ కేసులు పెట్టి వేధించాలి, ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చివరికి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని వంటి వారిని అరెస్ట్ చేయడం ద్వారా పత్రికలను, మీడియాను కూడా వదలిపెట్టమనే సంకేతాన్ని ఇచ్చారు. రాష్ట్రంలో తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్‌ను ముందుకు తీసుకువస్తుంటారు.

**శాంతిభద్రతలు పట్టవా:-** అనంతపురం జిల్లాలో గిరిజన బాలిక తన్మయిని దుండగులు బీరు బాటిళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. ఇంటర్ విద్యార్థిని మిస్సింగ్‌పై ఆరు రోజుల కిందట ఫిర్యాదు అందినా, పోలీసులు పట్టించుకోలేదు. చివరికి దారుణమైన స్థితిలో ఆమె శవాన్ని పోలీసులు గుర్తించారు. దీనిని బట్టి రాష్ట్రంలో పోలీసింగ్ ఎక్కడ ఉంది? సత్యసాయి జిల్లాలో తొమ్మిదో తరగతి విద్యార్థినిపై సామూహిక అత్యాచారంకు పాల్పడిన తెలుగుదేశం కార్యకర్తలను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించారు. కేసు పెట్టేందుకు వచ్చిన బాధితులను బెదిరిస్తే వారు ఊరు వదిలి వెళ్ళిపోయారు. శాంతిభద్రతల విషయంలో విఫలమైన ఇటువంటి దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. హెూంమంత్రి వంగలపూడి అనితను కీలుబొమ్మ మంత్రిగా మార్చారు. నారా లోకేష్ డిఫాక్టో హెూంమంత్రిగా వ్యవహరస్తున్నారు. వైయస్‌ఆర్‌సీపీలోని పలువురు మహిళా ప్రజాప్రతినిధుల గురించి గతంలో టీడీపీ నాయకులు ఎలాంటి వ్యాఖ్యలు చేశారో మరిచిపోయారా? సీఎంగా ఉన్న వైయస్ జగన్ పై టీడీపీ నాయకులు వాడిన భాష ఎలాంటిది? వంగలపూడి అనిత వైయస్ జగన్ కుటుంబసభ్యుల గురించి ఎలాంటి మాటలు మాట్లాడారు, కిరాక్ ఆర్పీ, సీమరాజా, కిరణ్ వంటి వారు సోషల్ మీడియాలో ఎలాంటి కామెంట్లు చేశారో ప్రజలందరికీ తెలుసు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారికి టీడీపీ కొమ్ముకాస్తోంది అని తెలిపారు.



# ప్రియురాలి కోసం ఇద్దరి మధ్య ఘర్షణ..

**హత్యకు గురైన పిచ్చి ప్రేమికుడు**

**ప్రియురాలి ప్రేమ దక్కించుకోవడానికి ఇద్దరు యువకులు పోటీపడి చివరకు హత్యకు గురయ్యాడో పిచ్చి ప్రేమికుడు. స్నేహితుడు అని కూడా చూడకుండా ప్రియురాలిని దక్కించుకోవడానికి ఓ ప్రబుద్ధుడు దారుణంగా హత్య చేసిన ఘటన హైదరాబాద్ పాతబస్తీ చాదర్‌ఘాట్ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

**హైదరాబాద్ :** ఒక మనిషి ప్రాణం తీయడమనేది సాధారణ విషయం కాదు.. అలాంటిది మరో మనిషి కోసం విచక్షణ మరిచి హత్యలు, ఖూనీలు చేసేవరకు దిగజారిపోతున్నామంటే నానాటికీ సమాజం ఏ దారిన వెళ్తుందో ఊహించలేని పరిస్థితి. ఇప్పుడు ఇక్కడ జరిగింది కూడా అలాంటి సంఘటనే. స్నేహితుడు అని కూడా చూడకుండా ఓ ప్రబుద్ధుడు దారుణంగా హత్య చేసిన ఘటన పాతబస్తీ చాదర్‌ఘాట్ పరిధిలో కలకలం రేపింది.

# జర్నలిస్టుల చట్టాలను...
# పునరుద్ధరించాలి

**ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీల తో ధర్నా**

**జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి**

**స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి**

**కర్నూలు జూన్0 9సూర్య న్యూస్:** కేంద్రప్రభుత్వం 44 కార్మిక చట్టాల రద్దు చేసిన చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం






1955, వేతనాల చెల్లింపు చట్టం 1958 రద్దు మానుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కేబి శ్రీనివాసులు,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్, సీనియర్ జర్నలిస్ట్ సత్య నారాయణ గుప్తా,వీడియో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు హుస్సేన్ డిమాండ్ చేశారు.సోమవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివ శంకర్ అధ్యక్షత న సోమవారం నల్లబ్యాడ్జీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ జర్నలిస్ట్ చట్టాలు రద్దు చేయడం మనుకోవాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు ధర్నాలకు పిలుపునిచ్చారన్నారు. జర్నలిస్ట్ లకు జరుగుతున్న దాడులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని పలుమార్లు కోరుతున్నా నేటికి వాటి ఊసు లేదు. కానీ ఉన్నటువంటి చట్టాలను రద్దు పరచడం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరైంది కాదన్నారు.సమాజంలో జర్నలిస్టుల పాత్ర గుర్తించి రద్దు చేసిన రెండు చట్టాలను పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు.కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు చేస్తున్న కేంద్రం కార్మికుల గొంతును నొక్కుతూ చట్టాలను రద్దు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా కార్మికులను ఆదుకోవాలని ,జర్మలిస్టుల చట్టాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతతో మరింత తీవ్రతరంచేస్తామన్నారు.అనంతరం స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతిని అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సునీల్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రమల, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు,నగర ఉపాధ్యక్షుడు బాబు,నాయకులు చెన్నయ్య,అనిల్,మురళి,చంద్రశేఖర్, లక్ష్మయ్య,జర్మలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేరమంటూ
# ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

**సింహాద్రిపురం జూన్ 09సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అంటూ తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. సింహాద్రిపురం



మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కామసముద్రం, అంకాలమ్మ గూడూరు గ్రామాలలో సోమ వారం ఇంటింటికి తిరుగుతూ అంకాలమ్మ గూడూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించండి పిల్లల భవిష్యత్ కి మేము భరోసా ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతూ. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, విద్యార్థుల పట్ల శ్రద్ధ, సదుపాయాలను తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించారు.ఈ ప్రచార కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, రాజమోహన్ రెడ్డి, మల్లేష్, ద్వారకనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయటం వల్ల మనసు ప్రశాంతత
# ఉల్లాసంగా ఉంటుంది

**చింతలపూడి జూన్ 09 సూర్య న్యూస్ :** చింతలపూడిలో నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ఎంపీడీవో మురళీకృష్ణ, చింతలపూడి నగర



పంచాయతీ కమిషనర్ రాంబాబు, మండల తహసిల్దార్ ప్రమాద్వార ఆధ్వర్యంలో ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి బోసుబొమ్మ సెంటర్ వరకు యోగా పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. యోగా చేయడం వలన మానసిక ప్రశాంత లభిస్తుందనీ మనసు ఉల్లాసంగా ఉంటుందని,ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని కూటమి నాయకులు మాట్లాడారు. ఈ యోగా ర్యాలీలో నియోజకవర్గ మాజీ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధు, టిడిపి నగర పంచాయతీ అధ్యక్షులు తాటి అప్పారావు,టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, బిజెపి టౌన్ అధ్యక్షులు కొత్తపల్లి విజయ, ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్,మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు,కొత్తపూడి శేషగిరిరావు, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ కోండ్రు దేవ, గుమ్మిశెట్టి భారతి, కంభం రమేష్, పొదిలి రాయప్ప,అర్నేపల్లి అప్పారావు, తదితర కూటమి నేతలు, సచివాలయ ఉద్యోగులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వేసవికాలంలో త్రాగునీరు సప్లై చేసిన నగర కమిషనర్

**చింతలపూడి జూన్ 09 సూర్య న్యూస్ :** మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో త్రాగునీటి బోర్లు ఉన్నప్పటికీ వాటి నుండి వచ్చే డ్రింకింగ్ వాటర్ సరిపోక ప్రజలు



తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ దృష్టికి చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్ లు తెలియజేయగా వెంటనే సంబంధిత అధికారులకు బోర్ వేయడానికి కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అప్పటివరకు వాటర్ ట్యాంకర్ ద్వారా పాత చింతలపూడి గ్రామానికి త్రాగునీరు సప్లై చేయాలని, వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి చింతలపూడి నగర పంచాయతీలో ఎక్కడా కూడా రాకుండా చూసుకోవాలని శాసనసభ్యులు రోషన్ కుమార్ కమిషనర్ రాంబాబు కి ఆదేశాలు ఇచ్చారు. చెప్పిన వెంటనే మాకు వాటర్ సప్లై చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, కి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 13 సం" ఒక దళిత మైనర్ బాలిక అత్యాచారం చేసిన వారిని
# వెంటనే అరెస్ట్ చేయాలి

**బహుజన చైతన్య వేదిక నాయకులు నిరసన**

**పెనుకొండ జూన్ 09 సూర్య న్యూస్:** పట్టణం నందు నేడు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యములో శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలములో ఏడు గుర్రాల పల్లి గ్రామంలో ఒక దళిత మైనర్ అమ్మాయి పై13 మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఖండిస్తూ నేడు పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎమ్మార్వో కార్యాలయం, అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా బాధితులకు న్యాయం చేయాలి,నిందితులకు శిక్షించాలి,అరెస్ట్ చేయాలి అని నినాదాలు చేస్తూ స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు చేరుకొని,ఆర్డీవో కార్యాలయం లో సూపర్డెంట్ కు వినతిపత్రం విచ్చి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలని,నిందితులను వెంటనే శిక్షించాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమములో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది రాష్ట్ర అధ్యక్షుడు శివరామకృష్ణ,ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవి






కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు,రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశులు,రొద్ద%శీ% బాబు,బీచుగానిపల్లి రామాంజినప్ప,సూర్యనారాయణ,క్రిస్టప్ప,రంగేపల్లి కదిరప్ప, ట్రెజరర్ రామాంజినప్ప,పరిగి మండల బహుజన నాయకులు రామదాసు, నరేష్, బహుజన మహిళలు ప్రశాంతి, లక్ష్మీ దేవి, రత్నమ్మ, భారతి,బహుజన గౌరవ సభ్యులు హాన్స్ నారాయణ, కొల్లప్ప, కంబాలపల్లి నరేష్, పవన్, శేఖర్, ఆటో లక్ష్మ నాయక్, పందిపర్తి మూర్తి, సోమందేపల్లి వార్డ్ మెంబర్ గంగాధర్, సంజీవ,పెయింటర్ రామాంజి,ఏ.బి అంజి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై కృష్ణం రాజు...
# వ్యాఖ్యలు గర్హనీయం

**రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**




**వేంపల్లె జూన్ 09సూర్య న్యూస్:** సాక్షి టీవీ చర్చా వేదికలో కృష్ణం రాజు అనే విశ్లేషకుడు ,జర్నలిస్టు రాజధాని అమరావతి పై అనుచిత, అసభ్యకరమైన, అశ్లీలమైన వ్యాఖ్యలు చేయడం గర్హనీయం,శోచనీయం, దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి విమర్శించారు. సోమవారం వేంపల్లి లొ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు రాజధాని అమరావతిని కించపరచడమే కాకుండా మహిళా లోకాన్ని అవమాన పరచడమే అవుతాయని అన్నారు. కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యం ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని అన్నారు.

**రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి:-** విద్యా, ఉద్యోగాలలో స్థానిక, స్థానికేతర కు సంబంధించి రాష్ట్రాన్ని నాల్గు జోన్లుగా విభజించారని తులసిరెడ్డి అన్నారు.విద్యా, ఉద్యోగాలకు సంబంధించిరాజధాని ప్రాంతం లో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించినది కాబట్టి అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు రావాలంటే రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.గతంలో ఉమ్మడి రాష్ట్రం లో కూడా రాష్ట్ర సచివాలయం,అసెంబ్లీ, హెడ్ ఆఫ్ ది డిపార్మెంట్లు, రాష్ట్ర స్థాయి కార్యాలయాలను ఫ్రీజోన్ గా ప్రకటించి అందరికీ సమాన అవకాశాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా రాజధాని అమరావతి ప్రాంతం లోని రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెట్లు, రాష్ట్ర స్థాయి కార్యాలయాలను ఫ్రీజోన్ గా ప్రకటించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

## వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

**వేంపల్లి జూన్ 09 సూర్య న్యూస్:** ఈ నెల 12 వ తేదీన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, పెండ్లిమర్రి మండలాధ్యక్షులు షేక్.మహ బూబ్ బాషా లు పిలుపునిచ్చారు. షర్మిల జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ లో కొత్త జోష్ కనబడుతుందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలోని రాజకీయ పరిస్థితులను, ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు పార్టీ నేతలతో సమన్వయ కార్యచరణతో ముందుకు వెళ్తామని అన్నారు . జిల్లా పర్యటన సందర్భంగా వైఎస్ షర్మిల రెడ్డి కి ఘన స్వాగతం పలికెందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు . పెండ్లి మర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిగా...
# సూర్యనారాయణ

**పామిడి జూన్ 0 9 సూర్య న్యూస్:** జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ చిన్న సుబ్బారావు మరియు గుంతకల్ హరి గోపాల్ ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఎన్నుకున్నారు.అందులో భాగంగానే సోమవారం పామిడి మండల నూతన కమిటీ మండల ఇన్చార్జిగా కొట్టాల గ్రామానికి



చెందిన సూర్యనారాయణ ఏకగ్రీవ ఎన్నుకున్నారు వీరితోపాటు మండల అధ్యక్షులుగా నల్లప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సూర్యనారాయణ నల్లప్ప మాట్లాడుతూ మాపై నమ్మకాన్ని ఉంచి మాకు కమిటీలో స్థానం కల్పించినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం కోసం పని చేస్తామని తెలియజేశారు.

# రాష్ట్రంలో వైసిపి నేలమట్టం

**: బోగినేని కాశీరావు**

**సీతారామపురం మే 09 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి 11 సీట్లతో ప్రజల చేత ఇప్పటికే తిరస్కరించబడి ఉండగా ఇంకా రోజురోజుకు వైసిపి దిగజారుడు రాజకీయాల




కారణంగా రాష్ట్రంలో వైసిపి పార్టీ పూర్తిగా నేలమట్టమయ్యే సమయం వచ్చిందని నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ ఉదయగిరి నియోజకవర్గం జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు వైసిపి పార్టీపై ధ్వజమెత్తారు. దేవతల రాజధానిగా పిలవబడే అమరావతిపై వైసిపి కి చెందిన సాక్షి ఛానల్ లో అమరావతి రాజధాని మహిళల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మహిళలు అంటే కనీస గౌరవం లేదని రాబోయే రోజుల్లో ప్రతి మహిళ వైసిపి కి తగిన గుణపాఠం చెబుతారన్నారు. అమరావతి ప్రాంతాన్ని దేశ రాజధానులలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చేస్తున్న పనితీరు ను ప్రపంచ దేశాల దిగ్గజాలు, కార్పొరేట్ వ్యవస్థాపకులు మెచ్చుకుంటుంటే అమరావతి రాజధాని అభివృద్ధిని ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ అక్కసును వెళ్లగక్కుతుందన్నారు. వైసిపి కి చెందిన సాక్షి టీవీలో అమరావతి రాజధాని మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, అటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వైసిపి ఇటువంటి కుళ్ళు కుతంత్రాలను ఎన్ని ప్రదర్శించినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన తెలిపారు. కూటమి ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

# ఏడుగుర్రళ్లపల్లిలో ఒక దళిత బాలికపై 6 నెలలుగా 16 మంది యువకులు అత్యాచారం

**నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ...వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి**








**శ్రీ సత్యసాయి బ్యూరో జులై 09 సూర్య న్యూస్** జిల్లా లోని రాప్తాడు నియోజకవర్గం ఏడుగుర్రళ్లపల్లిలో జరిగిన దళిత బాలికపై ఆరు నెలలుగా 16 మంది యువకులు అత్యాచార ఘటన పై జిల్లా ఎస్పీ ను కలిసి నిందితుల మీద కఠినంగా కేసు నమోదు చేయాలని కోరిన శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ ,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతున్న రాష్ట్రమా లేకపోతే రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్న దుర్మార్గపు ప్రపంచమా అనేది తెలడం లేదని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారము పుట్టపర్తి లోని ఎస్పీ కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశంలో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ ఏడుగుర్రళ్లపల్లి గ్రామంలో జరిగిన దళిత మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడు అంతటి ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారు.చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడు ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్రవదలకు గురి చేశారు. చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారు ఇంతటి నీచమైన నిందితులని ప్రత్యేకంగా దర్యాప్తు చేయించి యావజీవ కారాగార శిక్షపడే విధంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరిన వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ , రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , మరియు జిల్లా వైసీపీ ఎస్సీ నేతలు, ఎస్సీ నాయకులు, జిల్లా ఎస్పీ రత్నను కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం మరియు

# హిందూ సామ్రాజ్య దినోత్సవం

**కొవ్వూరు జూన్ 09 సూర్య న్యూస్ :** ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం" మరియు "హిందూ సామ్రాజ్య దినోత్సవం" సందర్భంగా.. ఛత్రపతి శివాజీ మహాసేన ఆధ్వర్యంలో



కొవ్వూరు పట్టణం 1వ వార్డు ఛత్రపతి నగర్లో "ఛత్రపతి శివాజీ మహారాజ్" విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించి దేశ రక్షణకు, హిందూ ధర్మ పరిరక్షణకు ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాలను స్మరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు %ఓ% ఛత్రపతి శివాజీ మహాసేన వ్యవస్థాపకులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో శివాజీ మహారాజ్ అగ్రగణ్యుడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ నెల ప్రకారం జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకుంటారు శివాజీ "హైందవ స్వరాజ్ స్థాపనే తన ఊపిరిగా" అనేక యుద్ధాలు పోరాటాలు చేశారు మొఘల పాలకుల క్రూరత్వాన్నికి ధీటుగా హిందూ సమాజాన్ని కాపాడుతూ శివాజీ తన రాజ్య పాలనను సాగించారు తన కుమారుడు శంభాజీ మహరాజ్ తోపాటు తర్వాతి తరం అహిల్యా బాయి హెూల్కర్, స్వామి వివేకానంద ఇప్పుడు నరేంద్ర మోదీ మరియు హిందూ ప్రజానికానికి ఛత్రపతి శివాజీ బలమైన ఆదర్శప్రాయుడు. "జై భవానీ – వీర శివాజీ" నినాదం ఎల్లప్పుడూ యావత్తు హిందూ సమాజాన్ని మేల్కొల్పుతూనే ఉంటుంది నేడు హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పిక్కి నాగేంద్ర అన్నారు అనంతరం ఆర్ఎస్ఎస్ నాయకులు కొమ్ము సుబ్బారావు, గోలింగాచార్యులు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితానికి సంబంధించిన చారిత్రాత్మక అంశాలను వివరించారు ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి మురళీకృష్ణ, చెరుకూరి శివరామకృష్ణ సాయిరాజు, తురగా విజయభాస్కరరావు, ఎర్ర సుధాకర్, పోణంగి పవన్, పాతూరి రవిశంకర్, అడ్డూరి సత్యనారాయణ, ఉప్పాడ కిషోర్.. ఛత్రపతి శివాజీ మహాసేన సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది

### అక్రమ కేసులు తప్ప అభివృద్ధి జరగలేదు..వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి

**పులివెందుల టౌన్ జూన్ 09సూర్య న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తున్నదని అక్రమ కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి చేయడం లేదని వైసీపీ జిల్లా అధ్యక్షుడు



రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం టీడీపి తోరణాలు తొలగించిన కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నాయకులను పట్టణ పరిధిలోని సబ్ జైల్లో ఆయన కలవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన రాష్ట్రానికి గాని, ప్రజలకు కానీ చేసింది ఏమీ లేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. వైసీపీ కోసం పనిచేసే వారిపై అక్రమ కేసులు తోపాటు ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి బెయిల్ రాకుండా మానసికంగా వైసీపీ నాయకులను గురి చేస్తున్నారని అన్నారు. కాలం ఎప్పటికీ ఇలాగే ఉండదని మళ్ళీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని అప్పుడు ఇంతకు ఇంత బదులు తీర్చుకుంటామన్నారు. రాజకీయ పార్టీలను చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. మహానాడు సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి టీడీపి తోరణాలు కడితే దాని తొలగించినందుకు 307 సెక్షన్ పెట్టడమే కాకుండా ఊరిలో లేని వారిపై కూడా ఈ కేసులో పెట్టడం జరిగిందన్నారు. గతంలో టీడీపికి చెందిన బీటెక్ రవి మరియు జెసి ప్రభాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తలుచుకుంటే ఒక క్షణం కూడా ఉండలేమని చెప్పడం జరిగిందన్నారు. కక్షపూరితంగా కాకుండా ఎంతో పారదర్శకంగా వైఎస్ జగన్ పాలన కొనసాగిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలు, మట్కా, జూదం, గంజాయి మితిమీరి పోయాయన్నారు. ఇప్పటికైనా అధికారులు న్యాయం వైపు నిలబడి పని చేయాలన్నారు.

### ఎస్ఎస్వైవిఎన్ విద్యార్థులకు..

# షైనింగ్ స్టార్‌లో చోటు

**చిలమత్తూరు జూన్ 09 సూర్య న్యూస్ :** పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు పొందిన చిలమత్తూరు ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల విద్యార్థులకు



ప్రభుత్వం నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో చోటు దక్కింది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్త చెరువులో నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలను అందజేశారు. 2025 సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల నుంచి రక్షిత రెడ్డి (589),హర్షిత రెడ్డి ( 585), నందిని ( 576) ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ వినూత్నంగా చేపట్టిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల తరఫున పై విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. దాంతో వారిని విద్యాశాఖ అధికారులు అభినందిస్తూ ఒక్కొక్క విద్యార్థికి రూ. 20వేల రూపాయలను ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. ఎస్. వై. వి. ఎన్ పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువచ్చిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తీరేదెప్పుడు...!

**మహబూబాబాద్ జూన్ 09 సూర్య న్యూస్:** బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుందని ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి అనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే వ్యాపారులు సిమెంట్ రేకులు, డ్రమ్ములు, కరెంట్ పైపులు,వివిధ రకాల సమండ్లు డ్రైనేజీ ధాటి రోడ్డు పైనే ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్ పాత్ పైన వ్యాపారం చేసే వారికి కిరాయిలకు ఇస్తూ రోడ్డు మరింత ఇరుకుగా మారుస్తున్నారు.ఇల్లందు–మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా ప్రకటించినా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.బస్టాండ్ సెంటర్లో వాహనాలు తీసుకొచ్చి పార్కింగ్ చెద్దామన్నా ఫుట్ పాత్ పై వ్యాపారులు చేసే వారు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.రామాలయం సెంటర్ నుండి జగ్గుతండా సంత



రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టే ద్విచక్ర వాహనాలు, తోపుడుబండ్లు, కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు,ఫ్రూట్స్ షాప్, పాన్ షాప్ వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి మెయిన్ రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి కొత్త పేట గంధంపల్లి సంతను వేరే చోటికి మార్చినట్లు బయ్యారం మండల కేంద్రంలో కూడా వ్యాపారులకు వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన బ్యాంకుల దగ్గర పార్కింగ్ స్థలం లేక బ్యాంక్ ఖాతాదారులు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేస్తు ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధిక మవుతుందని అంటున్నారు. మెయిన్ రోడ్డు వద్ద దుకాణాల ఎదుట తోపుడు బండ్లు పెట్టించి నెలకు వారి వద్ద కిరాయి వసూలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కల్గిస్తున్నారనీ పలువురు ఆరోపిస్తు న్నారు. ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపుతప్పి మనుషులకు ఎలాంటి ప్రమాధాలు జరగకముందే సంబందిత అధికారులు స్పందించి ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### పత్రికా కార్యాలయాలపై..దాడులు సంప్రదాయంకి

# తిలోదకాలు ఇవ్వండి


### ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్

**విజయవాడ జూన్ 09 సూర్య న్యూస్ :** పత్రికా కార్యాలయాలపై దాడులు సంప్రదాయం కి తిలోదకాలు ఇవ్వండని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు సలహా ఇస్తున్నారు.రాజకీయ పార్టీల నాయకుల విపరీత ధోరణి వల్ల రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని వారి ధోరణిని మారాలని సలహా ఇచ్చే స్థాయిలో ఉండాల్సిన జర్నలిజంలో ఉన్న కొందరు జర్నలిస్టుల నోటి దురుసు వ్యవహారం పై పండితులు పామరులు కూడా హవ్వా అంటూ నోర్లు వెళ్ళబెడుతున్నారు.ఓ జర్నలిస్టు అమరావతి పరిధిలోని మహిళలు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరే..అంతేగాని పత్రికల కార్యాలయాలపై దాడి చేయడం సరైంది కాదు. జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస లపై పై పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. అది చట్టపరిధిలో పోలీసులు తగిన చర్యలు తీసుకొంటారు. ఐతే ప్రభుత్వంమారిన తరువాత ప్రతిపక్ష పార్టీల సొంత పేపర్లు కార్యాలయాలపై రాజకీయ నాయకులు, వారి అనుచరులు దాడులు చేయడం అనాగరిక చర్యే.. నేడు సాక్షి.. రేపే మరోటి ఆతరువాత మరో పత్రిక,చానల్ ఇలా దాడులకు గురవ్వడం సరికాదు.ఐనా అప్పటివరకు ఎంతో గౌరవంగా బతికిన సీనియర్ జర్నలిస్టులు వారి వారి అనుభవాన్ని ఓ రాజకీయ పార్టీల గొడుగు కింద చేరి ""చిలక పలుకులు"" తో తమ తమ వ్యక్తిత్వాన్ని వదులుకోవడం విచారకరమే శివ శివ అనేది ఈ నోరే..ఛీ ఛీ అనేది ఈ నోరే..అన్నట్లు మన నోరు అదుపులో ఉంచుకోవాలి.ఆస్తుల ధ్వంసం అధికార దౌర్జన్యానికి పరాకాష్ట! అనే అపవాదుకే నేడు కూటమి ప్రభుత్వం దాడులకు ఉసిగొల్పినట్టుంది.పత్రికా కార్యాలయాలపై దాడిని ఏ.పి.ఎమ్.పి.ఏ. దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్రంగా ఖండిస్తుంది.అమరావతి పై ' సాక్షి ' ఛానెల్ లో ప్రసారమైన చర్చపై ఒక వంక రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తుంటే, మరో వంక' సాక్షి' కార్యాలయాలపై టిడిపి కార్యకర్తలు దాడులు చేసి, ఆస్తులను ధ్వంసం చేయడం అధికార దౌర్జన్యానికి పరాకాష్ట అనాల్సి వస్తుంది. ఓ చానల్ లో చర్చను నిర్వహించిన కొమ్మినేని పై, మితిమీరి వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు నమోదు చేస్తున్నారని, చట్ట పరిధిలో అటువంటి ప్రయత్నాలకు జర్నలిస్టు సంఘాలు అభ్యంతరం తెలపడం లేదని స్పష్టం చేశారు. ప్రసారమైన చర్చలో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను ఏ పి ఎమ్ పి ఏ ఖండిస్తున్నామని తెలిపారు.' సాక్షి ' యాజమాన్యం కూడా, ఆ వ్యాఖ్యలకు, తమకు సంబంధం లేదని వివరణ ఇచ్చినట్టు గుర్తు చేశారు. చట్ట పరిధిలో ఏం చేసుకున్నా, తమకు అభ్యంతరం లేదని, ఆస్తుల ధ్వంసం, భౌతిక దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని వారు తెలిపారు. విజయవాడ, గుంటూరు అరండల్ పేట, శ్రీకాకుళం ' సాక్షి ' కార్యాలయాలపై టిడిపి కార్యకర్తలు చేస్తున్న దాడిని ఏ పి ఎమ్ పి ఏ నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, శాఖమూరి మల్లికార్జునరావు, యేమినేని వెంకటరమణ, పసుపులేటి చైతన్య ,టి అనిల్ కుమార్,గుర్రం శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో ఖండించారు.

### భూమిలేని కౌలు రైతులకు తక్షణమే

# అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలి

**చింతలపూడి జూన్ 09 సూర్య న్యూస్:** రైతులకు మరియు భూమిలేని కౌలు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు తహసిల్దార్ కి వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలని 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంట విత్తనాలు అందించాలని, ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఐదు లక్షల వరకు పంట రుణాలు అందించాలని గ్రామసభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్కె కాలేశా, కంచర్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేటలో యోగ పై

# అవగాహన ర్యాలీ..

### ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట జూన్0 9 సూర్య న్యూస్:** జగ్గంపేటలో సోమవారం ఉదయం జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ జి.శివ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కల్పిస్తూ అన్ని శాఖల అధికారులు సిబ్బందితో సామూహిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.ఈ సందర్భంగా సామూహిక ర్యాలీని జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు.




ప్రతిరోజు యోగా చేయడం వల్ల యోగ తోడుంటే మీకు భయం లేదు, రోగము లేదన్నారు.యోగాంధ్ర స్వర్ణాంధ్ర, యోగ భారత్, స్వచ్ఛభారత్ అంటూ నినాదాలతో జగ్గంపేట పంచాయతీ వద్ద నుంచి ఎమ్మెల్యే కార్యాలయం, శ్రీరాంనగర్, నెహ్రూ కాలనీ, జగ్గంపేట మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు,జీను మణిబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి ఎం భాస్కరరావు, సిడిపిఓ ఎం. పూర్ణిమ, ఏపీఎం ప్రశాంతి, ఏఎన్ఎంలో ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### తీవ్రంగా ఖండించిన...

# ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్


**కొవ్వూరు జూన్ 09 సూర్య న్యూస్ :** రాజధాని అమరావతిపై సాక్షి మీడియా చేస్తున్న ప్రసారాలను తీవ్రంగా ఖండించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ కమిషన్ ద్వారా



వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, దళితుల మనోభావాలను కాపాడాలని, దళిత రాజధాని అమరావతి అభివృద్ధికి ఎటువంటి ఆటకం లేకుండా చూడాలనికోరుతూ ఆదివారం రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్ ను కొవ్వూరు పట్టణం లోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన అమరావతి దళిత జే.ఏ.సి చిలకబసవయ్య ఈ సందర్భంగా జవహర్ సానుకూలంగా స్పందిస్తూ రాజధాని పై విషం చిమ్మిన వారిపై కమిషన్ తగిన చర్యలు తీసుకుంటూ వారికి నోటుసులు అందజేసి, సమన్లు జారీ చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు అమరావతిని కించపరిచే ప్రయత్నాలపై దళితుల నుంచి వచ్చిన ఫిర్యాదులనేపథ్యంలో, సాక్షి ఛానల్‌కు మరియు సంబంధిత బాధ్యులకు సమన్లుజారీచేస్తున్నట్లు తెలిపారు రాజధాని అమరావతి ప్రాంతం ఎస్సీ నియోజకవర్గంలో ఉంది ఈప్రాంతంలో దళితులు అధికంగా ఉన్నారు. అమరావతిని కించపరిచే విధంగా ప్రసారాలు చేయడం అనేది కేవలం ప్రాంతాన్ని కాదు, ఆ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేఅని ఆయన స్పష్టం చేశారు ఇదే సందర్భంలో భవిష్యత్తులో మరెవరైనా అమరావతిని కించపరిచే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రాంతంపై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే ఎస్సీ కమిషన్ ఉపేక్షించేది లేదు అని అన్నారు ఈ కార్ర్యమంలో కన్వీనర్ మేరుగ సరిత పెద్దమాను కోటమ్మ , కంభంపాటి రాజేశ్వరి, మేరుగ రమణమ్మ తదితరులు ఉన్నారు.

# అధికారుల అండలో అక్రమ వసూలు చేస్తున్న కాంట్రాక్టర్..?

**హిందూపురం జూన్ 09 సూర్య న్యూస్:** లేపాక్షి మండల కేంద్రంలో పార్కింగ్ కాంట్రాక్టర్ యాత్రికుల నుండిఅధికారుల అండ దండలతొ అధిక పార్కింగ్ ఫీజు అక్రమంగా వసూలు చేస్తూన్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు. బాలయ్య అడ్డాలోయాత్రికుల నుండి ముక్కుపిండి అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై అధికారులు పట్టించుకొవడం లేదని మండల ప్రజలు, పర్యాటకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పంచాయతీ అధికారులు మొదట వేలంపాటను మార్చి నెల మూడో వారంలో నిర్వహించారు. అప్పుడు 82,లక్షలు కు పాత లేపాక్షికి చెందిన శంకర్ రెడ్డి అతను వేలంపాట దక్కించుకున్నాడు. వేలం పాట పాడిన తను మొత్తం ను సకాలం లొ కట్టలేదన్న సాకుతో ఏప్రిల్ నెల మొదటి వారంలో లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో రెండవసారి వేలంపాట నిర్వహించారు, ప్రస్తుతం సంవత్సరానికి 32 లక్షల రూపాయలు గోవిందప్ప అనే కాంట్రాక్టర్ వేలంపాట దక్కించుకున్నారు. అయితే 50 రూపాయలకు మించి అధికంగా పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని పంచా యతీ అధికారులు చెప్పినప్పటికీ తాను అంతా నా ఇష్టం



అన్నట్లు ఒక కారుకి 50 రూపాయలు వసూలు చేయాల్సిన చోట 80 రూపాయలు, ద్విచక్ర వాహనానికి పది రూపాయలు వసూలు చేయాల్సిన చోట 20 రూపాయలు వసూలు చేస్తూ యాత్రికుల నుండి అధిక పార్కింగ్ ఫీజ్ ముక్కు పిండి వసూలు చేస్తున్నాడు. బళ్లారి కి చెందిన కారు డ్రైవర్ లేపాక్షిఅలయం వద్ద కాంట్రాక్టర్ 80 రూపాయలు వసూలు చేసినట్లు డ్రైవర్ వాపోయాడు. జిల్లా కాలెక్టర్ కలుగచేసుకొని ,అక్రమ పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొవలెనని పర్యాటకులు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రతిభకు దక్కిన పురస్కారాలు

## ప్రతిభలో రోల్ మోడల్,మోడల్ స్కూల్ విద్యార్థులు



**మహానంది జూన్ 09 సూర్య న్యూస్ :** పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి షైనింగ్ స్టార్ అవార్డ్ -2025ను మహానంది మండలం యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు అందుకోవటం అభి నందనీయమని ప్రిన్సిపాల్ కె.లక్ష్మ ణరావు అన్నారు. సోమవారం నంద్యాలలోని ఏయస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన షైనింగ్ స్టార్ అవార్డ్ ల ప్రధానోత్సవ సభలో కలెక్టర్ జి రాజకుమారి చేతుల మీదుగా పి.కమలాకర్ ,జి.చైతన్యశ్రీ, పి.ఉమా మహేశ్వరి బాయి లు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వీరికి మెడల్ , ప్రశంస పత్రం, రూ.20000 వేల నగదు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులను పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ప్రభురాజు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రజల ఆరోగ్య భద్రతే మా లక్ష్యం అని అన్న ఎమ్మెల్యే



**కొవ్వూరు జూన్ 09 సూర్య న్యూస్ :** జిల్లా లోని కొవ్వూరు అసెంబ్లీ లో ఉన్న కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు సోమవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి మరింత మెరుగైన అందించేందుకు పలు రకాల పనులను ప్రారంభించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు కోడూరి విజయేంద్ర ప్రసాద్ 50 లక్షల నిధులతో పనులను చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేషన్ కొరకు...

# స్పెషల్ క్యాంపులు

**పులివెందుల టౌన్ జూన్ 09 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు చాలావరకు బయోమెట్రిక్ అప్డేషన్ మరియు డాక్యుమెంట్ అప్డేషన్ పెండింగ్ లో



ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ ను నిర్వహిస్తున్నట్లు పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. 10-06-2025 నుండి 13-06-2025 వరకు మరియు 24-06-25 నుండి 27-06-25 వరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని నిర్దేశించిన సచివాలయాల నందు సదరు సచివాలయ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో బాల బాలికలకు ఆధార్ నమోదు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 10-06-2025 న ఎస్బిఐ కాలనీ మరియు చిన్నరంగాపురం సచివాలయాల నందు, 11-06-2025 న రాజీవ్ కాలనీ మరియు పెద్ద కొండప్ప కాలనీల సచివాలయాల నందు, 12-06-2025 న అంకాలమ్మ పేట మరియు ప్రశాంతినగర్ సచివాలయాల నందు, 13-06-2025 న కే.వెలమవారి పల్లె మరియు బాకరాపురం సచివాలయాల నందు, 24-06-2025 న వెంకటాపురం, నగరిగుట్ట మరియు శ్రీరామ టెంపుల్ సచివాలయాల నందు, 25-06-2025 న గుంత బజార్ మరియు మిస్సమ్మ బంగ్లా సచివాలయాల నందు, 26-06-2025 న బయమ్మ తోట మరియు సీయోను పురం సచివాలయాల నందు, 27-06-2025 న పెద్ద రంగాపురం మరియు ఉలిమెల్ల సచివాలయాల నందు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహించబడునని పురప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వికలాంగులనేత రఘునాథ రెడ్డికి

# డాక్టరేట్ ప్రదానం

**పులివెందుల టౌన్ జూన్ 09 సూర్య న్యూస్:** వైయస్సార్ కడపజిల్లా పులివెందులకు చెందిన ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డికి



అనంతపురం శ్రీకృష్ణదే వరాయ విశ్వవిద్యా లయం పీహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. కడపజిల్లా లోని దివ్యాంగుల సా మాజిక, ఆర్థిక స్థితిగ తులపై శ్రీకృష్ణదేవరా య విశ్వవిద్యాలయం, సోషియల్ ఎక్స్ క్లూజివ్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ డిపార్ట్మెంట్ రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి పర్యవేక్షణలో వికలాంగుల స్థితిగతులపై పరిశోధన పత్రాన్ని సమర్పిం చినందుకు ఆయనకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ, గత మూడుదశాబ్దాలుగా వికలాంగుల సంక్షేమంకోసం కృషి చేస్తున్న తాను, పులివెందుల నియోజకవర్గంలోని దివ్యాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనే అంశంపై శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోనే, ఎంఫిల్ కోర్సు పూర్తిచేశానని, తదనంతరం కడపజిల్లా దివ్యాంగుల స్థితిగతులపై పీహెచ్డీ కోర్సు కోసం ఏడు సంవత్సరాల పాటు పరిశోధన కొనసాగించి రీసెర్చ్ పేపర్ సబ్మిట్ చేయడం ద్వారా యూనివర్సిటీ పీహెచ్డీ అవార్డు నోటిఫై చేయడం జరిగిందని, యూనివర్సిటీ స్నాతకోత్సవ సందర్భంగా రాష్ట్రగవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందజేస్తారని, తనపరిశోధన ద్వారా దివ్యాంగుల ఆర్థిక, సామాజిక స్థితిగతులలో సమూలమార్పులు చేసి, వారిజీవితాల్లో వెలుగులు ప్రసాదించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకుంటే, తన సుదీర్ఘపరిశోధనకు, కష్టానికి, తగిన ప్రతిఫలం లభించినట్లని ఈసందర్భంగా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తన పరిశోధనకు సంపూర్ణ సహాయసహకారాలు అందజేసిన ప్రొఫెసర్ వెంకటరెడ్డి, డిపార్ట్మెంట్ డైరెక్టర్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.వికలాంగుల నేత రఘునాథరెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల దివ్యాంగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# అకాల వర్షం...అపార నష్టం

## త్రీవంగా నష్టపోయిన అరటి రైతులు..సుమారు 1000 ఎకరాల్లో పంట నష్టం

**మహానంది జూన్09 సూర్య న్యూస్ :** పచ్చటి అరటి తోటలు..గెలల తో కోతకు సిద్ధమయ్యాయి...తమ ఆశలు పండించేలా ఉన్న తోటలను చూసి రైతుల కళ్ళల్లో ఆనందం తాండవించేది ఇక అప్పులు తీరిపోతే అనే ఆశతో ఉన్నారు రైతులు నేడు ఎటు చూసినా విరిగిన అరటి తోటలు...నేలవాలిన తోటలు చేతికందే సమయంలో పంట నేలపాలై కంటనీరు పెడుతున్న రైతులు. చేసిన అప్పు లు ఎలా తీరుతాయో తెలియని దీనస్థితి అరటి రైతాంగానికి అచ్చిరాలేదు..అకాల వర్షం రూపంలో వచ్చిన అపార నష్టం అరటి రైతును కోలుకోలేని దెబ్బతీసింది. ఈ ఏడాది అరటి ధర బాగున్నా.. పంట లేకపోవడంతో నిరాశ తప్పలేదు. ధర పెరిగినా చేతిలో పంట లేకపోవడంతో అన్నదాతలకు ఆవేదనే మిగిలింది.ఉమ్మడి కర్నూలు జిల్లా తూర్పు ప్రాంతమైన మహానంది మండలం లో ఆదివారం



సాయంత్రం కురిసిన అకాల వర్షాల వల్ల ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లింది.వేచిన గాలులకు తిమ్మాపురం, అల్లినగరం, శ్రీనగరం, బుక్కాపురం గ్రామ పరిధిలోని అరటి తోటలు నేలమట్టమయ్యాయి. సుమారు 200 ఎకరాలు లో హార్టికల్చర్ పంటలకు నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల జరిగిన పంట నష్టం వివరాలను క్షేత్రస్థాయి పర్యటన ద్వారా పరిశీలించినట్లు తెలిపారు.హార్టికల్చర్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో సుమారు 1000 ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశామని తెలిపారు.ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, బుక్కాపురం వ్యవసాయ శాఖ అధికారిని మౌనిక తదితరులు ఉన్నారు.

## విజన్ స్వర్ణ ఆంధ్ర 2047లో పాల్గొన్న...

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**సూళ్లూరుపేట జూన్ 09 సూర్య న్యూస్:** స్వర్ణ ఆంధ్రా 2047 లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చే వర్చువల్ గా సూళ్లూరుపేట నియోజకవర్గం



విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఇ కిరణ్మయి.రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా సంక్షోభం లోకి వెళ్లిందని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ 6 పథకాలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్యలు తీరిపోలేదని, రాష్ట్ర ప్రజలకు నమ్మకం భరోసా ఇచ్చామని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో విశాఖపట్నంలో రైల్వే జోన్,పోర్ట్స్ తీసుకొస్తున్నామని, రాష్ట్రంలో ఒకపక్క సంక్షేమ మరోపక్క అభివృద్ధి జరగాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12% ఉన్న గ్రోత్ రేట్ ని మన ప్రభుత్వ హయాంలో అందరం కలిసికట్టుగా పనిచేసి 15% తీసుకురావాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ కి పూర్తిగా నిధులు ఖర్చుపెట్టలేదని, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ నిధులు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్రంలో ఎక్కడ నీటి కొరత ఉండకూడదని తెలియజేశారు. మంచి చేసే ప్రయత్నంలో రాష్ట్రం బాగుపడాలని తెలియజేశారు. పై కార్యక్రమంలో ఆరు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చెట్నపల్లి గ్రామ హిందువుల స్మశాన సమస్య పైన

# గళం ఎత్తిన హిందువులు

**మంత్రాలయం జూన్0 9 సూర్య న్యూస్ :** మండలం లో చెట్నిహాళ్లి గ్రామం పుట్టినప్పటి నుండి ఉన్న సర్వే నంబర్-113 లో 3.83 ఎకరాల స్మశానంను ప్రభుత్వం స్మశానంలో



కొంత భూమిని అన్యమ తాలకు ఇంటి స్థలాలకు కేటాయించింది. గత కొన్ని సంవత్సలుగా అన్యమతాలు స్మశానం మొత్తం ఆక్రమించి హిందువులను శవ కననం చేయకుండ ప్రతి సారి అడ్డుకుంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించి హిందువుల స్మశానం ను హిందువులకు అప్పగించాలి అని విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ మరియు హిందు సంఘాల ఆధ్వర్యంలో చెట్నపల్లి మొత్తం హిందువులు చిన్న, పెద్ద, ముసలి మూతక, మహిళలు, పిల్లలుతో సహా వేల సంఖ్యలో హిందువులు చెట్నపల్లి నుండి మంత్రాలయం మండల రెవెన్యూ కార్యాలయం వరకు కాలినడకన వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి మండల రెవెన్యూ అధికారి కి స్మశాన సమస్యను పరిష్కరించాలి అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహింద్ పరిషత్ జిల్లా కార్యదర్శి హనుమంతు రెడ్డి, జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ ఉపేంద్ర రెడ్డి, ఎమ్మిగనూరు విశ్వహింద్ పరిషత్ కార్యదర్శి శ్రీరంగ,విశ్వహింద్ పరిషత్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, భజరంగ్దళ్ సభ్యులు, నరహరి, రఘువీర, హరికృష్ణ, నరసింహ, వేణు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరణ

**రాయదుర్గం జూన్ 09 సూర్య న్యూస్** రాయదుర్గం కే.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి క్యాడెట్ల గౌరవ వందనాల ద్వారా ఈరోజు ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా డా" కే.





లక్ష్మీనారాయణ పదవీ బాధ్య తలు స్వీకరించారు. ఇంతకు మునుపు ప్రిన్సిపాల్ డా" ఆర్ రఘురామ మూర్తి రిటైర్డ్ కాగా ఆస్థానంలో సీనియర్ అధ్యాప కులు డా" కే. లక్ష్మీనారాయణ ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి శాయ శక్తులకృషి చేస్తానని, కళాశాలలో ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమై నదని కళాశాలలోని సౌకర్యా లను గూర్చి కళాశాల అధ్యాప కుల సహాయంతో ఇంటర్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు విస్తృతంగా తెలియజేసి కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. కళాశాల అధ్యాపక బృందంలో ఒక్కడిగా ఉంటానని, విధి నిర్వహణలో అలసత్వం లేని విధంగా అధ్యాపకులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు

## పంచాయతీ అధికారులు అద్దెలు వసూలు చేయాలి:సిపిఐ, ఏఐ వైఎఫ్ డిమాండ్

**మంత్రాలయం జూన్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మంచాల గ్రామంలో నది పోరంబోకు స్థలంలో నిర్మించిన దుకాణాల అద్దెలు ను పంచాయతీ అధికారులే వసూలు చేయాలని



జిల్లా పంచాయతీ అధికారి జి .భాస్కర్ కి మంత్రా లయం మండల ఎంపీడీవో. నూర్జహాన్ కి వినతి రూపంలో తెలియజేయడమైనది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి .భాస్కర్ యాదవ్ , ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు మాట్లాడుతూ మఠం యాజమాన్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. చిన్న వ్యాపారస్తులకు అద్దెకు ఇచ్చి వేల సంఖ్యలోఅద్దెలు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా 400 షాపులు కు సంబంధించిన అద్దెను పంచాయతీ వారు వసూలు చేయాలి. అందుకు విరుద్ధంగా మఠం స్వామీజీ అద్దెలు వసూలు చేస్తున్నారు సంవత్సరానికి 5 కోట్లు పంచాయతీకి నష్టం వస్తుంది కావున షాపులు అద్దెలు పంచాయతీ వారు వసూలు చేయాలని సిపిఐ (భారత కమ్యూనిస్టు పార్టీ) డిమాండ్ చేయడం అయినది. గతంలో కూడా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోయింది. పైన తెలిపిన షాపులు మరియు కర్ణాటక బ్యాంకు కూడా పంచాయతీ స్థలంలోనే ఉంది.సర్వే 1 లో కూడా అక్రమ కట్టడాలు నిర్మించారు. కావున తమరు ఈ విషయంపై దృష్టి సారించి ప్రభుత్వ అధికారులే అద్దె లు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విజన్ 2047 కార్యాలయం ప్రారంభం

**తాళ్ళపూడి/గోపాలపురం జూన్ 09 సూర్య న్యూస్ :** మండలానికి సమీపాన ఉన్న గోపాలపురం మండలంలోని గోపాలపురం గ్రామంలో ఈ రోజు ఎంపిడి.ఓ కార్యాలయం లో గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ విజన్ ప్రణాళిక కార్యాలయం ప్రారం భించినజిల్లా జాయింట్ డైరెక్టర్ లాలం అప్పలకొండ ఆయన మాట్లాడుతూ విజన్ ప్లాన్ కొరకు 5 గురు



సచివాలయ సిబ్బందిని నియమించాం అని వారు రాబోయే 5 సంవత్సరాల లో నియోజకవర్గ అభివృద్ధి కి అవసరమైన సమాచార సేకరణ చేస్తారు అని అన్నారు గోపాలపురం ఏ.ఎస్. ఓ జోడాల మాట్లాడుతూ నియోజక వర్గం లో డేటా వివిధ శాఖల నుండి సేకరించి వచ్చే 2029 నాటికి పూర్తి స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు రచిస్తాం అని ఎం.ఎల్.ఏ గారి చేతుల మీదుగా ప్రణాళిక విజన్ ప్లాన్ 2047 ప్రారంభిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో జూనియర్ సహాయకులు అనిల్, విజన్ ప్లాన్ సభ్యులు చిరంజీవి , జిల్లా ప్రణాళిక శాఖ కార్యాలయపు ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాలయాలలో అధిక ఫీజులను అరికట్టాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 09 సూర్య న్యూస్ :**

జిల్లా లోని జగ్గయ్యపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సిపిఐ పట్టణ సమితి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గ పరిధిలలో గల కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలు,కాలేజీలు ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం అయిందని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ఇదే అదునుగా కార్పొరేట్,ప్రైవేటు విద్యాలయాల యజమానులు అందినకాడికి అధిక ఫీజులు వసూలు చేయడానికి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి యల్.కె.జి నుండి పీజి వరకు వెల రూపాయల నుండి లక్షలలో వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫీజులను నియంత్రించే ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందన్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం క్లాసుల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను ప్రతి ప్రైవేటు విద్యాసంస్థలలో కనబడేలా బోర్డులను ఏర్పాటు చేయాలి.బుక్స్ మీద వ్యాపారం చేస్తూ అధిక వసూలు చేస్తున్న విద్యా సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.దీనితో పాటు ప్రతి



విద్యార్థి వారి తల్లిదండ్రులు కట్టిన ఫీజులకు రశీదులను అందించాలన్నారు.తల్లికి వందనం డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు.అధిక ఫీజులు వసూలు చేసే యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి.అధిక ఫీజులు వసూలు నివారించడానికి టోల్ ఫ్రీ నెంబర్ ని ప్రతి ఒక్కరికి కనబడేలా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, షేక్ కరీం,మెటికల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 10 జూన్, 2025

## ఆసుపత్రి భవన నిర్మాణానికి
# నిధులు కేటాయించండి

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె జూన్ 09 సూర్య న్యూస్:** గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయిన వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని బీజేపీ జిల్లా ప్రధాన



కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన బీజేపీ నాయకులతో కలిసి సోమవారం విజయవాడ కలెక్టరేట్ లో రాష్ట్ర వైద్య విద్యా శాఖా మంత్రి సత్యకుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఉండాల్సిన మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలను అందించాలని మంత్రి ని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం
# పంపిణీ చేసిన ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 09 సూర్య న్యూస్:** జిల్లా లోని నందిగామ ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో నందు ప్రతి నెల 9 వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్సా ప్రోగ్రాం



జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం రోజున గర్భిణీ స్త్రీలకు ఆహారం మరియు పౌష్టికాహార పంపిణీ అందించే ఈ కార్యక్రమం ను వైద్యశాలలో ని డాక్టర్ల తో కలిసి ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు నిర్వహించడం జరిగినది. అంబారు పేట శ్రీ సద్గురు బోదానందస్వామి చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు భోజనం మరియు పౌష్టికాహారం ఏర్పాటు చేయడమైనది. ప్రతినెలా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమము నచ్చి శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇక నుండి ప్రతి నెల 9వ తేదీ న పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, మరియు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ,సూపరింటెండెంట్ డాక్టర్ . సత్యనారాయణ ,సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్. సీతారావమ్మ ,డాక్టర్. మాధవిలత , ఇతర వైద్య అధికారులు మరియు హెడ్ నర్సులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులకు ప్రభుత్వ
# ప్రతిభా పురస్కారాలు


**చింతలపూడి జూన్ 09 సూర్య న్యూస్:** ఈ సంవత్సరం మార్చి నెలలో జరిగిన2024-2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన స్థానిక



చింతలపూడి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు వి .హర్షిత రాణి, సిహెచ్ .గాయత్రి, ఎం .సంధ్య, జే .వేదశ్రీ, ఎస్ .ఎస్. సి 2025 షైనింగ్ స్టార్స్ పేరిట స్థానిక సీఆర్ రెడ్డి కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,తదితర నాయకులు చేతుల మీదుగా ఒక్కొక్కరు 20,000 రూపాయలు చెక్కు ప్రశంసా పత్రాలు మరియు పథకాలతో సత్కరించబడింది .శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయపరంపరను మరోసారి చాటి చెప్పారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుఎమ్. వరలక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ జి ఎం పార్థసారథి రీజినల్ ఇంచార్జ్ ఉదయభాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఏవో రవీంద్ర ,అకాడమిక్ డీన్ ఎన్ చెన్నకేశవ , సి బ్యాచ్ ఇంచార్జ్ మధ ,తదితరులు విద్యార్థులను తల్లిదండ్రులను అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న విద్యా సంవత్సరంలో మరింత ఉత్తేజంతో కష్టపడి పని చేయాలని ఆకాంక్షించారు.

## కాలువల మరవత్తు పనులు సత్వరమే....
# పూర్తి చేయాలి : యార్లగడ్డ

**గన్నవరం జూన్ 09 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో చేపట్టిన కాలవల మరమత్తు పనులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు




అధికారులు ఆదేశించారు. సోమవారం ఉదయం గన్నవరం మండలం బుధవారం గ్రామ సమీపంలోని ఏలూరు కాలువ, ఉంగటూరు బ్రాంచ్ కెనాల్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును నీటి సంఘాల అధ్యక్షులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండగా కాలవల్లో పూడిక తీత, మరమ్మతు పనులు పూర్తి కాక పోవటంతో పంట కాలువలకు సాగునీరు విడుదల చేయలేదన్నారు. కాలువల పనులు వేగవంతంగా పూర్తి చేసి సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని, నీటి సంఘాలు అధ్యక్షులు, డిసి ఛైర్మన్లు మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని యార్లగడ్డ సూచించారు.

## పేద విద్యార్థిని విద్యార్థులకు....
# బ్యాగులు, పుస్తకాలు ఉచిత పంపిణీ

**గన్నవరం జూన్ 09 సూర్య న్యూస్ :** పి ఆర్ కె ఫౌండేషన్ వర్ధిల్లాలి విద్యార్థినీ విద్యార్థుల నినాదాలు జిల్లా లోని గన్నవరం గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వల్లూరి చక్రవర్తి (టోనీ) నిర్వహణలో స్థానిక దళితవాడలో పి ఆర్ కె ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆఫ్రికా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పి ఆర్ కె ఫౌండేషన్ ఛైర్మన్ పారా రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నారా లోకేష్ బాబు ఆశయాలతో తన వంతు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పి ఆర్ కె ఫౌండేషన్ నెలకొల్పడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు %పా%4 పీపుల్ (ప్రాఫిట్, ప్లానెట్, పార్టనర్‌షిప్) ఆదర్శంగా యువ నాయకులు లోకేష్ బాబు ఆశయాలతో పేద బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సేవ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. సహాయాన్ని ఇచ్చే వారి కంటే,ఆ సహాయం తీసుకునేవారు గొప్పవారని మీరు కూడా బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకుని పేద ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఇలాంటి సేవలు చేయాలని విద్యార్థులకు పారా రామకృష్ణ హితువు పలికారు. అంతేకాకుండా నేను నా జీవితాన్ని మొదలు పెట్టినప్పుడు నేను శూన్యం (జీరో) అని, మీలాగా నేను కూడా ఎంతో కష్టపడి, ఇష్టంతో చదివి, ఈ విధంగా పేద ప్రజలకు, విద్యార్థులకు నా వంతు సహాయం, సేవా కార్యక్రమాలు చేసే స్థాయికి వచ్చానని, మీరు కూడా మీ జీవితంలో విజయం సాధించి ప్రజా సేవలో ఎదగాలని ఆయన విద్యార్థులకు వివరించారు. అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు బహుమతులుఈ కార్యక్రమంలో భాగంగా ప్రథమ,





ద్వితీయ, తృతీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులకు ప్రథమ బహుమతి తిరివీధి ప్రజ్వల్ 2000, ద్వితీయ బహుమతి చదువుల కీర్తన 1500, తృతీయ బహుమతి తిరివీధి లహరి 1000 రూపాయల చొప్పున పి ఆర్ కె ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు పారా రామకృష్ణ నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ విధంగా నగదును బహుమతులుగా ఇవ్వడం ద్వారా మిగిలిన విద్యార్థులు,తాము కూడా ఇలాంటి బహుమతులను గెలుచుకోవచ్చు అనే ఉత్సాహంతో బాగా చదివి మంచి మార్కులతో విజయం సాధిస్తారనే అభిప్రాయాన్ని పి ఆర్ కె ఫౌండేషన్ ఛైర్మన్ పారా రామకృష్ణ వ్యక్తపరిచారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవగన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువు ద్వారానే సమాజంలో వెలుగును తీసుకొస్తారని, సమాజ,సామాజిక సేవ చేసే ఆలోచన కలుగుతుందని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో,ఈ రోజున కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా పి.ఆర్.కె ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడమే కాకుండాపదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు నగదును బహుమతులుగా ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె హర్షం వ్యక్తపరిచారు. ప్రతి విద్యార్థి చదువు ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతారుఅత్యంత పేదరికంలో ఉన్నవారు కూడా కేవలం చదువు ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ఒక్క విద్యుత్ ద్వారా మాత్రమే పేద దళితుల దిశా దశ మారుతుందని దళిత నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు వెల్లడించారు. అదేవిధంగా గన్నవరం నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎంతో దాతృత్వంతో సేవలందిస్తున్న పి ఆర్ కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణకు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు ఆయన తెలిపారు. గన్నవరం,దళితవాడ పెద్దలు కలపాల బుల్లియ్య మాట్లాడుతూ దళిత వాడలోని పేద విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎం ఈ ఎఫ్ ఇంచార్జ్ దేవరపల్లి ఏసుబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, గన్నవరం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు అనే జ్యోతి, మల్లీశ్వరి, గ్రామ దళితివాడ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొనగా., అందరూ కలిసి ఏకకంఠంతో "పి ఆర్ కె ఫౌండేషన్ వర్ధిల్లాలి" అరే నినాదాలతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## యోగా విశిష్టతను...
# విశ్వవ్యాప్తం చేయాలి

**తాసిల్దార్ కేజే ప్రకాశ్ బాబు,ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు**

**కోనసీమ /ఆలమూరు జూన్ 09 సూర్య న్యూస్:** భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం చేస్తూ, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తాసిల్దార్ కేజే




ప్రకాశ్ బాబు,ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగ పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క వ్యక్తి యోగ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,ప్రతిరోజు నిత్యవసరంగా ఒక గంట పాటు ఏదో ఒక వ్యాయామం చేయాలని, ఇప్పటి కంప్యూటర్ కాలంలో ప్రతి మనిషి కూడా బిజీ బిజీ గా ఉండటంతో మనశ్శాంతి లేకుండా ఒత్తిడికి లోనై అనేక రకాల జబ్బులకు లోనుఅవుతున్నారన్నారు. ఇటువంటి వ్యక్తులకు యోగా నే పరిష్కారమని, యోగా,ధ్యానం వలన మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామానుజుల శేషగిరిరావు, హౌసింగ్ ఏఈ డి శ్రీనివాస్,ఏపీవో జి అరుణ కుమారి,ఆర్డబ్ల్యుసి ఏఈ పద్మ,పలు శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అందుకున్న
# స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థి

**యాడికి జూన్ 09 సూర్య న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థి తేజ సోమవారం అనంతపురం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులమీదుగా షైనింగ్ స్టార్ ప్రశంశాపత్రాన్ని, రూ. 20వేల రూపా యల చెక్కును అందుకున్నాడు. స్టార్ పారడైజ్ హై స్కూల్ విద్యార్థికి షైనింగ్ స్టార్ ప్రశంసా పత్రం రావడంపై పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ హర్షం వ్యక్తం చేశారు. షైనింగ్ స్టార్ అందుకున్న విద్యార్థి తేజ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.





# సంయమనంతో సమస్యను పరిష్కరించుకోవాలి

**టిడిపి మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు**

**కొడవలూరు జూన్0 9 సూర్య న్యూస్:** ఇరు పార్టీ నాయకులు సంయమనం పాటించి భూ వివాదాల సమస్యలను పరిష్కరించుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ నాయుడు కోరారు. ఆయన సోమవారం నాడు కొడవలూరు తాసిల్దారు కార్యాలయంలో



నిర్వహించిన గ్రీవెన్స్ డే లో పాల్గొని మాట్లాడారు. మండల తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు పనులు చేయటంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంది అన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసి రెవెన్యూ లో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది అని ఏమైనా భూ వివాదాలు మండలంలో ఉంటే ఇది పార్టీ నాయకులు కూర్చుని సంయమనం పాటించి వాటి పరిష్కారానికి కృషి చేద్దామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవీఎన్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు

**కలెక్టర్ చేతులమీదుగా మెడల్స్, సన్మానం**







**హొళగుంద జూన్ 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మార్చ్ 2025 లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులను సాధించి, ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అభినందనలు తెలుపుతూ వారికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యుల్ పాల్తో కలిసి మెడల్స్, 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ పరీక్షలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎమ్మెస్ సందేశ, సింగం ప్రవల్లిక, బిఎం. సబా ఫాతిమా, వై. పూజ, హెచ్. రంజిత్ కుమార్ పాఠశాల టాపర్లుగా నిలిచినందుకు వారందరికీ కర్నూలులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ భాష, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్ ను వేసి, సర్టిఫికెట్లను, 20000 రూపాయల చెక్కును అందించి, విద్యార్థులకు అభినందించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, కబీర్ సాబ్, ఉపాధ్యాయులు, ఎంఈఓ సత్యనారాయణ ,జగన్నాథం, తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులలో సైతం ఇలాగే అత్యున్నత ఫలితాలను సాధించి తమ గ్రామానికి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇతర విద్యాశాఖ అధికారులకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ నియోజకవర్గంలోని టిడిపి ఇన్చార్జి బి.వీరభద్ర గౌడ్, మరియు ఎమ్మెల్యే విరుపాక్షి ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిభగనపరిచిన విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏడాది వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి

# తమ్మినేని అరెస్ట్

**డైవర్షన్ పాలిటిక్స్ లో టిడిపి ప్రభుత్వం అంది వేసిన చెయ్యి**

**రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి**

**నెల్లూరు బ్యూరో జూన్ 09 సూర్య న్యూస్** ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో కూటమి ప్రభుత్వం అందించిన చేయని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ అన్నారు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచ కాలను ఆమె ఎండగట్టారు. వాస్తవాలను మరుగునపరిచి దానికి వక్రీకరణలు, లేని విషయాలు జోడించి ప్రజలను తప్పుదో వపట్టించే ప్రయత్నంలో ఏడాది పాలనలో తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఒక జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షుడైన జగన్‌కి ఆపాదించి, ఏడాది వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి విరు వేసిన ఎత్తుగడను ప్రజలను గమనిస్తూనే ఉన్నారు అని ఆమే మండిపడ్డారు . ఆ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలు సమర్థనీయం కాదని, ఖండిస్తున్నామని వైయస్ఆర్ కాంగ్రెస్ చాలా స్పష్టంగా చెప్పింది. . కాని, ఇంకా బురదజల్లాలని మీరు చేస్తున్న రాజకీయ కుట్ర కారణంగా మహిళల పరువును తీస్తోంది మీరు కాదా అని ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం, మహిళలు సాధికారత కోసం అనుక్షణం తపించే నాయకుడు వైయస్ జగన్ అలాంటిమహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రగతి దిశగా తన పాలనలో ప్రత్యేకంగా పథకాలును అమలు చేశారు అని గుర్తుచేసారు. 32 లక్షల ఇళ్ళ పట్టాలు మహిళల పేరు మీద ఇచ్చారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో యాభై శాతం మహిళలకు కేటాయించారు అని తెలిపారు. మహిళా రక్షణ కోసం దిశాయాప్‌ను తీసుకువచ్చి, దేశానికే ఆదర్శంగా నిలిచారు. ఎందరో మహిళలు ఈ యాప్ ద్వారా రక్షణ పొందారు. జగన్, భారతి మీద విమర్శలు చేస్తున్న మీరు ఈ రాష్ట్ర హెూంమంత్రిగా మహిళల రక్షణలో ఫెయిల్ అయినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిన బాధ్యత హెూంమంత్రి గా మీది రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ, భద్రత లేకుండా పోయింది. శాంతి భద్రతల నిర్వహణలో కూటమి ప్రభుత్వంవైఫల్యం అని అగ్రహం వ్యక్తం చేశారు . అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన బాలిక సాకె తన్మయిని అత్యంత దారుణంగా హత్యచేశారు. వీటిని అరికట్టలేని కూటమి అసమర్ధతకు ముందు మీరు రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణలు చెప్పకపోవడం వలన ప్రజలు విచారిస్తున్నారు. వ్యాఖ్య చేసింది జర్నలిస్ట్.. అది ఒక న్యూస్ ఛానెల్ లైవ ప్రసారం.. ఆ కార్యక్రమ హెూస్ట్ క్షమాపణ చెప్పారు.. ఆ ఛానెల్ కూడా వ్యాఖ్యలను ఖండించింది.. కాని అక్రమంగా దశాబ్దాల అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసు రావ్ ని అరెస్ట్ భాధకరం. ప్రభుత్వ అధినేతగా తప్పుగా మాట్లాడిన ఆ జర్నలిస్ట్ మీద చర్యలు తీసుకోవచ్చు కానీ.. రాజకీయ లబ్ది కోసం సంబంధం లేకుండా జగన్ మీద, వారి కుటుంబ సభ్యుల మీద బురద జల్లడం ఏంటని ప్రజలు విస్తుపోతున్నారు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. ఈ ప్రభుత్వానికి ప్రజల రక్షణపట్ల బాధ్యత అనేది ఉందా? తన్మయి హత్యా ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు.



### ఘనంగా షైనింగ్ స్టార్స్..

# ప్రతిభా పురస్కారాల వేడుక

**పదో తరగతిలో 250 మంది, ఇంటర్లో 34 మంది కి పురస్కారాలు**


**నెల్లూరు జూన్ 09 సూర్య న్యూస్ :** నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్స్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో ప్రారంభమైన షైనింగ్ స్టార్స్ – ప్రతిభా పురస్కారాల వేడుక ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్, నగర మేయర్ స్రవంతి తదితరులు జిల్లావ్యాప్తంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కుల సాధించిన 250 మంది, ఇంటర్లో 34 మంది మొత్తం 284 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు పురస్కారం, మెడల్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జిల్లా నలుమూలల నుంచి కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరైనరు. అనంతరం అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కోరారు విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు.




### విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ...

# చేయొద్దు - సిఐటియు

**చిలమత్తూరు జూన్ 09 సూర్య న్యూస్ :** సిఐటియు అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వద్ద విశాఖ ఉక్కు



ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మికులు నిరసన చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదాలతో కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం దాదాపు మూడు సంవత్సరాలుగా కార్మికులు ఆందోళన పోరాటాల నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వా నికి ఏమాత్రం చలనం లేదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే విధంగా సొంత గనుల కేటాయించకుండా నష్టాల బాటలోనికీ తెచి ప్రైవేటీకరణ చేస్తున్నదని ధ్వజమెత్తారు. దేశంలోని నవరత్నాలు లాంటి కంపెనీలన్నీ ఆదానీ, అంబానీ కి దారాదత్తం చేసే విధంగా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఈ ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగ భద్రత, ప్రజల ఆర్థిక హక్కులు పాడవుతాయని, ప్రభుత్వం ప్రజల మనోభావాలను పట్టించుకోకపోతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి రామచంద్ర, సుధాకర్, అంగాన్ వాడీ నాయకులు వనజా, సునిత, ఉషా, పార్వతి, దివ్య, లక్ష్మి నరసమ్మ, సరోజమ్మ, సరిత, ముబినా, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు శీనప్ప, ఆదినారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా భారత దేశ ప్రతిష్ట విశ్వ వ్యాప్తం

**యోగాంధ్ర కార్యక్రమం లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి**

**చౌడేపల్లి జూన్ 09 సూర్య న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడి ఆదేశాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రం లో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చౌడేపల్లి మండలం బోయకొండ దేవస్థానం వద్ద యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా అభ్యసన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలుతో కలసి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభం కాగా యోగా గురువు బాబు యోగా విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ భారతీయ శాస్త్ర సంపద ప్రపంచానికి దిక్సూచిగా యోగా ను అందించారన్నారు. భారత దేశం అందించిన యోగా నేడు విశ్వవ్యాపితం అయిందన్నారు. మే 21 ప్రారంభించిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదన్నారు. భారత ప్రధాని పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా జూన్ 21న విశాఖపట్నంలో ఆర్ కె బీచ్ నుండి భీమునిపట్నం వరకు 5 లక్షలతో యోగాంధ్ర కార్యక్రమం చేపట్టి గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సృష్టించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని తెలిపారు. అదే రోజు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 2 కోట్ల మంది కార్యక్రమంలో పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ









ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని యోగా అభ్యసన పై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే 21 నుండి ఒక నెల రోజుల పాటు జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడిని జయించ గలుగు తారన్నారు. మానసిక ఒత్తిడి తగ్గితే ప్రజలు తమ దైనందిన జీవితాన్ని ఆరోగ్యంగా ఉత్సాహంగా గడపవచ్చన్నారు. క్రమంగా యోగా చేస్తే బిపి, షుగర్ లాంటి వ్యాధులను కూడా అదుపులో ఉంచుకోవచ్చారు. జిల్లాలో 5 వేల మంది మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేసి యోగా అవగాహన కార్యక్రమం చేపట్టామని, గ్రామ స్థాయిలో ప్రతి సచివాలయ పరిధిలో కనీసం 7 కార్యక్రమాలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించామన్నారు. యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తున్నారని, వీటిని అనుసరించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళు తున్నామన్నారు. జిల్లా ఎస్ పి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి పూర్వం నుండి ఉన్నదని, కానీ ప్రజలు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారన్నారు. ప్రతి రోజు కనీసం అర్థ గంట వ్యాయామం చేయడం ద్వారా చాలా రకాల జబ్బులు దరిచేరవన్నారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా అర్థ గంట పాటు చేసిన అభ్యసనను ప్రజలందరూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా చేసినట్లయితే చాలా ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగా చేసినట్లయితే రోగనిరోధక శక్తి పెరుగుతుందని, దీనితో పలు రకాల జబ్బుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చన్నారు. ఎండలో వ్యాయాయం చేస్తే శరీరానికి విటమిన్ డి లభిస్తుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను తీసుకొచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ అధికారి గౌరీ, డి ఆర్ డి ఎ పిడి శ్రీదేవి, డిఎస్డిఓ బాలాజీ, పలమనేరు ఆర్డిఓ భవాని, బోయకొండ గంగమ్మ దేవస్థానం ఈఓ ఏకాంబరం, చౌడేపల్లి తహసిల్దార్ హనుమంతు నాయక్, ఎంపీడిఓ లీలా మాధవి ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉత్తర్వులు ఖాతర్ చేయని గుజ్జు ఫ్యాక్టరీ

# లైసెన్స్‌లను రద్దు చేయాలి

**కలెక్టరేట్ వద్ద మామిడి రైతుల సంక్షేమ సంఘం ధర్నా**

**చౌడేపల్లి జూన్ 09 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖాతర్ చేయని గుజ్జు ఫ్యాక్టరీ యాజమాన్యం లైసెన్స్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిత్తూర్ కలెక్టర్ కార్యాలయం వద్ద మామిడి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘ కన్వీనర్ లు డా. టి. జనార్దన్, ఎ. హరిబాబు చౌదరి లు మాట్లాడుతూ గుజ్జు ఫ్యాక్టరీ యాజమాన్యం రైతు లనే కాకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తోతాపురిని క్రస్సిగ్ చేయకుండా కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. జిల్లాలో ఇపుటికే 25 శాతం కాయ రాలిపోయినందున రైతులు తీవ్రంగా నష్ట పోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూపాయలు 4 సబ్సిడీ గా ఇస్తున్నా గుజ్జు యజమానులు రూపాయలు 8 ఇవ్వడానికి జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు.. ప్రభుత్వ నిర్ణయం అమలు చేయని ప్రాసెసింగ్ యూనిట్ లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..



**ప్రభుత్వం నిర్ణయం కఠినంగా అమలు చేస్తాం...జాయింట్ కలెక్టర్ విద్యాధరి రైతులకు హామీ...** మామిడి రైతులకు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయి సహకారం వుంటుందని వెంటనే గుజ్జు ఫ్యాక్టరీ లు ప్రారంభించేలా చర్యలు తీసికొంటామని జెసి విద్యాధరి మామిడి సంక్షేమ కమిటీ కి హామీ ఇచ్చారు. దర్నా అనంతరం మామిడి రైతు లు జెసి కి వినతిపత్రం అందజేశారు. ప్రతి ఫ్యాక్టరీ బహిరంగా ధరను ప్రదర్శించాలని, రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయనీయ కుండా చర్యలు తీసుకొంటున్నామని, బయట రాష్ట్రం నుండీ కాయలు రాకుండా ఆపివేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నేతలు, కె. మునిరత్నం నాయుడు, ఎ. ఉమాపతి నాయుడు, కన్వీనర్ లు శంకర్, కె. నాగమోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, కె. హరిబాబు నాయుడు, భాగ్యనధరెడ్డి, రమేష్, కార్మికు నాయకులు, నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల అడ్మిషన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**నారాయణ ఇనిస్టిట్యూట్ చైర్మన్ కొట్టే నారాయణ రెడ్డి**



**వేంపల్లె జూన్ 09 సూర్య న్యూస్:** నారాయణ పాఠశాల అడ్మిషన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించినట్లు నారాయణ ఇనిస్టిట్యూట్ చైర్మన్ కొట్టే నారాయణ రెడ్డి తెలిపారు. 2025 – 26 విద్యా సంవత్సరానికి ఈ శుభ దినాన మంచిగా ముందుకు ఎదగాలని విద్యార్థులు భవిష్యత్ లో మంచి అత్యున్నత స్థాయిలో ముందుకు నడవాలని చైర్మన్ నారాయణ రెడ్డి విద్యార్థులను ఆశీర్వదించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇంకా అడ్మిషన్స్ కోసం వచ్చే వారికి సాదర ఆహ్వానం పలుకుతున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# స్వర్ణాంధ్ర విజన్‌తో రాష్ట్ర పురోభివృద్ధి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జూన్ 09 సూర్యన్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్ మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కూడా దోహదపడే గొప్ప కార్యక్రమమని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. 175 నియోజకవర్గాల్లో సీఎం చంద్రబాబు నాయడు సోమ వారం వర్చువల్ గా ప్రసారం చేసిన స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికీ కూడా నారా చంద్రబాబునాయుడు విజన్ ఎలా ఉంటుందో తెలిసిందని ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ అని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చెందే విధంగా తయారు చేస్తున్నటువంటి ఈ విజన్ అందరికీ చాలా ఉపయోగపడుతుందని ఈ విధంగా విజన్ తయారు చేసిన సీఎం కు తాతయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జగ్గయ్యపేట ఎండిఓ నితిన్, పెనుగంచిప్రోలు ఎండిఓ శ్రీను, చిల్లకల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### యోగాతో జీవితకాలం

# పెరుగుతుంది

**ఎంపీడీవో వెంకటసుబ్బారావు**

**కొడవలూరు జూన్ 09 సూర్య న్యూస్:** ప్రతిరోజు యోగా చేయటం ద్వారా మనిషి జీవిత కాలం పెరుగుతుందని ఎంపీడీవో వెంకట సుబ్బారావు చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం నాడు మండలంలో యోగాంధ్ర సంబంధించి మండల స్థాయి అధికారులతో యోగా ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయడం వలన ఇక ధైర్యం ఆరోగ్యం పని పట్ల రేఖాగృత రోజు వారి జీవన విధానంలో మార్పులు వస్తాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కె స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం బాగుండాలంటే యోగా చేయాలన్నారు తాను కూడా యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ముక్తార్ భాష ,ఇన్చార్జి ఈఓపిఆర్డి రమేష్ ,ఎంఈఓ వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.




# హిందూధర్మ స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ

**ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

**జగ్గయ్యపేట జూన్ 09 సూర్య న్యూస్ :** హిందూధర్మ స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ అని రాష్ట్ర ఆరోగ్య శాఖా మాంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలో విజయవాడ రోడ్డులో సోమవారం ఛత్రపతి శివాజీ కాంస్య విగ్రాహా విష్కరణ అనంతరం జరిగిన హిందూ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. శివాజీ విగ్రహం హిందూ ధర్మానికి ప్రతీక అన్నారు. ఈ విగ్రహం చూపరులకు ఆదర్శనీయం, ఆచరణీయం, నిరంతర స్ఫూర్తి దాయకం కావాలన్నారు. శివాజీ ధర్మపరిపాలన పాలకులందరికి ఆదర్శ ప్రాయమన్నారు. అదే స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్నింటా అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఇదే కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జనసేన




ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ శివాజీ ఆదర్శవంతమైన పరిపాలకుడని, మంచి యుద్ధ వ్యూహకర్త, గొప్ప యోధుడని కొనియాడారు. స్వామీ కమలానంద భారతి, శివస్వామి, ఆర్ ఎస్సెస్ ప్రచారక్ భరత్ కుమార్ మాట్లాడుతూ శివాజీ జీవితంలోని స్ఫూర్తి దాయక ఘట్టాలను తెలియజేసారు. ఆధ్యాత్మిక వేత్త చిట్టా లక్ష్మీ నరసింహశాస్త్రి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నూకల కుమార్ రాజా, బీజేపీ నాయకులు మన్నే శ్రీనివాస్ రావు, సురేష్ , శ్రీవాత్సవ్, పిన్నంవెంగళరావు, నోముల రఘు, పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, అల్లి రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 10 జూన్, 2025

# 50 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పూడికతీత పనులు

**నెల్లూరు బాలాజీ నగర్లో పనులను తనిఖీ చేసిన మంత్రి నారాయణ...స్పెషల్ డ్రైవ్ తో ఎప్పటికప్పుడు కాలవల్లో పూడికతీత**

**రెండేళ్లలో నెల్లూరు సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా:మంత్రి నారాయణ**

**నెల్లూరుజూన్ 09 సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో 50 కోట్ల రూపాయలతో మురికి కాలువల్లో పూడికతీత పనులు కొనసాగుతున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు సిటీ బాలాజీ నగర్ మసీదు సెంటర్ లో సైడ్ డ్రైన్ల పూడికతీత పనులను ఏ విధంగా చేపడుతున్నారో మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. పూడికతీతపనులు వేగవంతం చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరులో స్పెషల్ డ్రైవ్ ద్వారా కాలవలలోని పూడికతీతను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఇందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో డ్రైన్స్ లో సిల్ట్ పేరుకుపోయిందన్నారు. దీంతో వర్షాకాలంలో కాలువల్లో నీరు వెళ్లక ఇబ్బందులు తలెత్తేయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రాగానే ప్రత్యేక ప్రణాళికతో పూడికతీత పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈనెలాఖరుకల్లా నెల్లూరులో పనులు పూర్తి అవుతాయని చెప్పారు. పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందుకోసం అవసరమైన చోట క్రొత్త డ్రైన్స్ నిర్మిస్తామని తెలియజేశారు. ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. ఖజానా ఖాళీ గా ఉన్నా





ప్రజోపకర పనులు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై ద్రుష్టి పెట్టామన్నారు. రాష్ట్రంపై 85 లక్షల టన్నుల చెత్త , ఒక్క నెల్లూరు పైనే 10 లక్షల టన్నుల చెత్తను గత ప్రభుత్వం వేసి వెళ్ళిందని ఎద్దేవ చేశారు. అక్టోబర్ రెండుకల్లా చెత్తను తొలగించాలని సీఎం ఆదేశించారని మంత్రి నారాయణ తెలియజేశారు. చెత్త రీసైక్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. నెల్లూరు అల్లిపురం డంపింగ్ యార్డుల్లో చెత్తను తొలగించి చక్కటి పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పినాకినీ పార్కులో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు, వీఆర్సీ హై స్కూల్ ఆధునీకరణ తనకు సంతృప్తి నిచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. మరో నాలుగు స్కూల్స్ ని వీఆర్ హై స్కూల్ తరహాలో చేసేందుకు నాలుగు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. నెల్లూరులో పుట్టి పెరిగి ఉన్నత స్థాయిలో ఉన్నవాళ్లు స్కూల్స్ ఆధునీకరణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఎం ప్రవేశపెట్టిన పి 4 కార్యక్రమానికి మార్గదర్శకులు చేయూత నివ్వాలన్నారు. కొద్దిగా ఓపిక పడితే హామీలన్నీ నెరవేరుస్తామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. రెండేళ్లలో నెల్లూరు సిటీని పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని మంత్రి ఘంటాపదంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్ ,హెల్త్ ఆఫీసర్ చైతన్య కుమార్ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

---

## పేదలకు సంజీవిని ఉపాధి హామీ పథకం దానిని

# నిర్వీర్యం చేయవద్దు

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లారావు**

**కొడవలూరు జూన్ 09 సూర్య న్యూస్:** ఉపాధి హామీ పథకం పేదల పాలిట సంజీవిని లాంటిదని దానిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేయవద్దని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లారావు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం కొడవలూరు మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులతో కలిసి నిరసన చేసి ఎంపీడీవో వెంకట సుబ్బారావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని దినాలు 200 కు పెంచాలన్నారు. రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పనిచేయు సమయంలో కూలీలకు మెడికల్ కిట్టును అందుబాటులో ఉంచాలని ఎండను దృష్టిలో ఉంచుకొని నీడ కోసం పట్టలుతో షెల్టర్ కల్పించాలని తాగునీటి వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకానికి నిధులను ఎక్కువగా కేటాయించి నిరుపేదలకు ఉపాధి హామీ పని కల్పించాలని కరువు కాటకాల్లో ఈ ఉపాధి హామీ పని పేదలకు ఒక వరం లాంటిది అన్నారు. దీనిని ప్రభుత్వాలు నిర్వీర్యం చేయకుండా కాపాడాలని ఆయన కోరారు. జిల్లా సిపిఎం నాయకులు గోని దయాకర్ మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసిందని ఈ పథకాన్ని ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయింపులు తగ్గిస్తూ నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కూడా ఈ ఉపాధి హామీ పథకం నిధులను పక్కదారి పట్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూలోకం కాంతారావు, మా భాష, రవి తదితరులు పాల్గొన్నారు.

## 12 వ రోజు వికసిత్ కృషి

# సంకల్ప అభియాన్ కార్యక్రమం

**దేవనకొండ జూన్09సూర్య న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కరివేముల గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు వికసిత్ కృషి





సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ బీటీఎం మారుతి యశ్వంత్ మాట్లాడుతూ ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు మరియు వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడానికి రైతులు పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అనంతరం కెవికె శాస్త్రవేత్త నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి విత్తనాలు విత్తుకునేటప్పుడు విత్తన శుద్ధి చేసుకోవాలని అలాగే అధిక సాంద్రత పద్ధతిలో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి, విత్తిన తర్వాత పంటలో తీసుకోవలసిన యాజమాన్య చర్యల గురించి రైతులకు వివరించారు. అలాగే వర్షాకాలంలో పశువులు మరియు సన్నజీవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కంది పంటలో స్వల్పకాలిక రకాలు మరియు దీర్ఘకాలిక రకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భార్గవి ( శ్రీూ%-1) మాట్లాడుతూ భూసార పరీక్షలలో చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా.ఎం. వి. నిరంజన్ రెడ్డి, ఆత్మ బీటీఎం మారుతి యశ్వంత్, ఆర్. భార్గవి శ్రీూ% -1వ్యవసాయ విస్తరణ అధికారి వి.రంగన్న,ఎ. అబ్దుల్ సలాం, గ్రామ ఉద్యానవన సహాయకులు రంగస్వామిమరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు రైతాంగానికి...

# అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలి

**స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతన్నకు షరతులు లేని పంట రుణాలు ఇవ్వాలి..సీపీఐ, ఏపీ రైతు సంఘం**

**దేవనకొండ జూన్ 09సూర్య న్యూస్:** ఎన్నికల హామీ మేరకు రైతాంగానికి అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని, అలాగే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం షరతులు లేని



పంట రుణాలు ఇవ్వాలని, నాణ్యమైన విత్తనాలు ఎరువులు 90 శాతం సబ్సిడీతో రైతాంగానికి పంపిణీ చేయాలని సీపీఐ, ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై. కందప్ప, సిపిఐ నాయకులు వై.శేఖర్ లు డిమాండ్ చేశారు. సోమవారం సి.పి.ఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం వరకు రైతులతో కలిసి వెళ్లి తహశీల్దార్ ప్రసాద్ రాజు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి రుణం కింద అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు విత్తనాలు, ఎరువులు రైతులకు పంపిణీ కోసం సిద్ధం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి సహాయం కింద ?20,000 రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. అలాగే మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, శేఖర్, కృష్ణ, రఫీ,అనుమప్ప, దుబ్బన్న,రవి, నల్లారెడ్డి, మద్దిలేటి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి యోగ విశిష్టతపై...

# అవగాహన కల్పించాలి

**కోనసీమ/ఆత్రేయపురం జూన్ 09 సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరికి యోగ చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఎలా ఉంటాయో వివరించి అవగాహన కల్పించాలని మండల





ఎంపీపీ, ఎంపీడీవో అన్నారు. ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మండల స్థాయి లో యోగంధ్ర కార్యక్రమాన్ని ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎం.పి.డి.ఒ. బి.వెంకట రామన్, తహసిల్దార్ టి.ఆర్. రాజేశ్వర రావు, పాల్గొన్నారు. ఎంపి డిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకొనేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దివి. 16 వ తేదీ వాడపల్లి గ్రామములో జరిగే యోగా కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎంఈఓ వరప్రసాద్, ఏపీవో గంగాధర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్ వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

### యోగా అనేది మహోన్నత సాధనం : ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ/ కొత్తపేట జూన్ 09 సూర్య న్యూస్:** యోగా అంటే ఆశయాలు మాత్రమే కాదని అదో మహోన్నత సాధనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుఅన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం పంచాయితీ కార్యాలయంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు,ఋషులు మానవాళికి




అందించిన అమూల్యమైన కానుక అని తెలిపారు. యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగంకావాలనికోరారు. మనసును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే శక్తి యోగా సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి మహోన్నతమైన యోగా సాధనకు ప్రపంచ దేశాలు సైతం ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. ప్రాంగణంలో అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం గ్రామంలో యోగా అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే సత్యానందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## షైనింగ్ అవార్డు పొందిన...

# గ్రామీణ విద్యార్థి ఎం.మధుసూదన్

**పామిడి జూన్ 09 సూర్య న్యూస్ :** మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన ఎం ఓబులేష్ (ఓబిరెడ్డి) కృష్ణకుమారి దంపతుల కుమారుడు ఎం మధుసూదన్ యాదవ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలోబాగంగా 2025 సంవత్సరపు పదవ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిగా ఎంపికైన ఎం మధుసూదన్ యాదవ్ కు జిల్లా కేంద్రంలోని జి ఆర్ గార్డెన్స్ ఫంక్షన్



ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులమీదుగాఅవార్డుఅందుకున్నారు. దీనితోపాటు ప్రశంసాపత్రం, 20,000 రూపాయలు నగదు పారితోషకం,మెడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధనాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందుకు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు బంధువులు ప్రభుత్వానికి, పామిడిమోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, జిల్లావ్యాప్తంగా ఉన్న మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సకాలంలో జీతాల కోసం మంత్రికి వినతి పత్రం

**జగ్గయ్యపేట జూన్09 సూర్య న్యూస్ :** తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ప్రభుత్వ హాస్పటల్ పారిశుద్ధ్య కార్మికులు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం శివాజీ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రికి వినతి పత్రం అందజేశారు. తాము 6 సంవత్సరాలుగా హాస్పిటల్ లో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్నామని, తమకు సకాలంలో జీతాలు వచ్చినా రాకపోయినా




అప్పులు చేసి మరి డ్యూటీలు చేస్తున్నామని, తాము ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాలకు చెందిన వారమని, తమ కుటుంబ సభ్యులందరూ తమ జీతం పైనే ఆధారపడి బతుకుతున్నామని, చాలా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని సకాలంలో జీతాలు వస్తే కానీ కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని ఆ వినతిపత్రం లో పేర్కొన్నారు. గత 3 నెలలుగా రావాల్సిన జీతాలు ఇప్పించాలని అనేకమార్లు ఇదే విషయాన్ని మా హాస్పటల్ సూపర్నెంట్, జిల్లా అధికారులకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఉపయోగం లేదని, రావాల్సిన జీతాలు ఇప్పించడమే కాకుండా నెల నెల జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ పారిశుద్ధ్య కార్మికులు సిహెచ్ జయమ్మ, ఎం ఈరమ్మ, ఎస్ త్రివేణి, కె హేమలత, కె కృష్ణ, ఇ శాంతకుమారి పాల్గొన్నారు.

# సాగు నీటి కోసం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**ఆరు గ్యారంటీల అమలు ఎప్పుడా అని నిలదీసిన బీఆర్ఎస్ పార్టీ**

**బూర్గంపాడు జూన్ 09 సూర్య న్యూస్:** సాగు నీరుతో పాటు ఆరు గ్యారంటీల అమలు వెనువెంటనే జరగాలని బూర్గంపాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు ఈ ముట్టడికి పాల్పడ్డామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వతంత్ర కాలం నుండీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటి అంటే ఒక్కటి కూడా సాగు నీరు ప్రాజెక్టులు లేవు, కానీ తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం అమ్మగారిపల్లిలో సీతారామ ప్రాజెక్ట్ సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకం నెలకొల్పారనీ పేర్కొన్నారు. దాదాపు 90శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. అమలుగాని హామీల ఇచ్చి గద్దెనేక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హంగు ఆర్భాటాలు చేయడం తప్ప, ముగ్గురు మంత్రులు ముందుగా ఖమ్మం జిల్లాకు తరలిస్తున్నారు తప్ప, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి నీళ్లు ఇవ్వకపోవటం మాత్రం



దుర్మార్గం, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని భద్రాద్రి జిల్లాకు సాగు నీరివ్వాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచింది, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల్లోని 13అంశాలను తక్షణమే అమలు చేయవలసిందిగా ప్రజలు తరుపున బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మేడగం లక్ష్మి నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేస్వరా రావు, సారపాక పట్టణ అధ్యక్షులు కొంకాంచి శ్రీను, బీఆర్టీయు నాయకులు సానికొమ్మ శంకర్ రెడ్డి, బొల్లు సాంబ శివ రావు, మైనారిటీ అధ్యక్షులు సాదిక్ పాషా, గుల్ మొహమ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వళదాసు సలయ, బెజ్జంకి కనక చారి, చెక్క నర్సింహా రావు, ఏసోబ్, కొమటిరెడ్డి రాజశెఖర్ రెడ్డి , చిన్నపారెడ్డి, బాలి రెడ్డి, శనగా అప్పారావు, మెడగం శ్రీను వాసిరెడ్డి, బానొతు వంశీ, పంగి సురేష్, మేక పున్నం, రాయల నరెంద్ర, కాకాని రాంబాబు, రాఘువులు,మరియు నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## యోగాంధ్ర రిజిస్ట్రేషన్‌లు...
# వంద శాతం పూర్తి చేయాలి

**వేముల జూన్ 09సూర్య న్యూస్:** వేముల మండల వ్యాప్తంగా అన్ని సచివాలయం ల పరిధిలో యోగాంధ్ర ర్యాలీలు, మానవ హారాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ



శ్రీమతి రాధా కృష్ణ వేణి తెలిపారు. వేముల టీడీపీ నాయకులు పేర్ల శేషరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు యోగాంధ్ర డే ని వేముల మండలం లో ప్రజల భాగస్వామ్యం తో విజయవంతం చేస్తామని తెలిపారు. పులివెందుల డి యల్ డి ఓ విజయలక్ష్మి, శ్రీనివాస్ లు మాట్లాడుతూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ లు 100% పూర్తి చేయాలనీ, యోగలో అందరిని భాగస్వామ్యం చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత యోగ ఆసనాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం యొక్క ప్రాముఖ్యత అంశాలపైన డ్వాక్రా మహిళలకు మరియు సాధారణ ప్రజానీకానికి అవగాహన కల్పించడం జరిగినది. యోగ చేయడం దిన చర్యలో ఒక భాగంగా ఆరోగ్య ప్రధాయినిగా మార్చుకోవాలని అందరికీ సూచనలు చేయడం జరిగింది. డ్వాక్రా మహిళలు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, డ్వాక్రా లీడర్స్, గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే...
# ప్రసవాలు క్షేమం

**రుద్రవరం జూన్ 09 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగడం తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారిసుదర్శన్



తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలో జరిగిన ప్రసవాల రికార్డులను, టీకాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూప్రతినెల ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద ఆయా సచివాలయాలలో గర్భవతులకు చేసే పరీక్షల బరువుల నిర్ధారణ,రక్తహీనత వంటి పరీక్షలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. పరీక్షల ఆధారంగా కాన్పు సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తల్లి బిడ్డలు క్షేమంగా ఉండేందుకు శిశు మరణాలు లేకుండా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క గర్భవతికి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను
# అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

**కర్నూలు జూన్09సూర్య న్యూస్:** మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ



బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార సంఘటన మరువక ముందే అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని హత్య చేసిన నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అత్యాచార హత్య ఘటన బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమయిందని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై విద్యార్థులపై చిన్నారులపై అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆమె తెలిపారు. అత్యాచారాలు హత్యల పైన స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుల్ని చట్టప్రకారం శిక్షించేలా చర్యలను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రతిభ అవార్డులకు ఎంపికైన...
# ఆదర్శ విద్యార్థులు

**రుద్రవరం జూన్ 09 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని తువ్వపల్లి తిప్పపై ఉన్న ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రతిభ అవార్డులకు ఎంపిక కావడం





జరిగిందని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్ లో సంధ్య రాణి, 10వ తరగతులలో ఉత్తమ మార్కులను సాధించిన సాయి తేజ యాదవ్ , సాంబ శివ నాయక్ షైన్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ కి అర్హత సాధించి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియ చేతుల మీదుగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మంత్రుల సమక్షంలో, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య విద్యార్థులకు మెడల్ ప్రశంసాపత్రం తో పాటు 20,000 నగదును అందజేయడం జరిగిందని తెలిపారు. ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభను కనపరిచి మంచి మార్కులను విద్యార్థులు సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

# అసభ్యకరంగా మాట్లాడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు చేసిన జనసైనికులు

**పామిడి జూన్ 09 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి అభివృద్ధి చేయాలని దిశగా అడుగులు వేస్తుంటే కొంతమంది సాక్షి మీడియాలో మీడియాలో పనిచేస్తున్నటువంటి శ్రీనివాసరావు కృష్ణంరాజు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని చెప్పడం చాలా విద్యురంగా ఉంది ఒకపక్క కూటం ప్రభుత్వం వచ్చి అభివృద్ధి చేయలని అక్కడ ఉన్నటువంటి మహిళలు సంవత్సరాల తరబడి దీక్ష చేసి అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నటువంటి మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు ఏది ఏమైనా మహిళలపై అసభ్యకరంగా మాట్లాడిన వారిని అరెస్టు చేసి సాక్షి సీఈవో భారతి కూడా వెంటనే వారికి క్షమాపణ చెప్పాలి ఇంత జరుగుతున్న మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సజ్జన రామకృష్ణారెడ్డి మహిళల పట్ల పై మల్ల అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉంది ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలామంది మహిళలను అసభ్యకరంగా మాట్లాడిన వారు ఇప్పుడు జైల్లో ఉన్న కొంతమందికి ఇప్పుడు కూడా బుద్ధి రావట్లేదు ఇలాంటి వారిని నడిరోడ్లో ఉరి తీయాలి.





ఎంతో మంది లక్షలాది మంది. ఎదురుచూస్తున్నటువంటి అమరావతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి వెళ్లి అమరావతి అభివృద్ధి చేయాలని ఒకపక్క అభివృద్ధి చెందుతుంటే అమరావతిలో మహిళలపై అసభ్యకరంగా మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉంది వెంటనే దీన్ని అరెస్టు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శరత్ బాబు, ప్రధాన కార్యదర్శులు జగదీష్ షేక్షావలి,లాలు స్వామి, వడ్డే రాము, కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్, రోషన్ జమీర్,సూర్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల విద్యార్థికి షైనింగ్ స్టార్ అవార్డు





**గోనెగండ్ల జూన్ 09 సూర్య న్యూస్ :** 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 549 మార్కులతో గోనెగండ్ల మోడల్ స్కూలు టాపర్గా నిలిచిన ప్రవీణ్ జిల్లాస్థాయి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం పెద్దపాడులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్లో ప్రవీణ్ను జాయింట్ కలెక్టర్ నవ్య, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ అవార్డుతో సత్కరించారు. విద్యార్థిని ప్రిన్సిపల్ షాహినా పర్వీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

# హాస్టళ్లలో దోమల మందు పిచికారీ

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక పరిశీలన

**చర్ల జూన్ 09 సూర్య న్యూస్ :** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల అన్ని హాస్టళ్లలో సోమవారం దోమల మందు (ఐఆర్ఎస్ 5%) స్ప్రే చేయించారు. ఈ



కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక దగ్గర ఉండి పరిశీలించారు. డాక్టర్ హారిక మాట్లాడుతూ వర్షాకాలం దోమలు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నది దోమలు మనల్ని కుట్టకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు జ్వరం వచ్చినట్లయితే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లాలని అక్కడ మంచి వైద్యం అందుతుందని తెలియజేశారు. హాస్టల్ చుట్టూ ప్రక్కలా నీరు నిలవకుండా చూసుకోవాలని, పిచ్చి మొక్కలు చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మ రావు, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ తులసి, హెల్త్ అసిస్టెంట్ ధర్మా రావు, నరసింహారావు, స్వరూప ఆశా కార్యకర్తలు రంగమ్మ, కృష్ణవేణి, ఉషారాణి పాల్గొన్నారు.

## ఉషాకిరణ్ విద్యార్థులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా
# ప్రతిభా అవార్డు ప్రధానం


**వేంపల్లె జూన్ 09 సూర్య న్యూస్ :** పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ ను ప్రకటించింది. ఇందులో



భాగంగా సోమవారం కడప పట్టణంలోని మాధవి కన్వెన్షన్ నందు జరిగిన అవార్డుల ప్రధా నోత్సవం లో పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూనేటి తేజేష్ , పడమటింటి కేశవానందు లకు 20 వేల రూపాయల చెక్కును, ప్రశంసా పత్రము, మెడల్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎంవి రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్,జిల్లాఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షంషుద్దీన్, కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## పలువురికి పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్న

**విడవలూరు జూన్ 09 సూర్య న్యూస్:** మండలంలోని దంపూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అన్నం నాగేంద్ర మాతృమూర్తి అన్నం ఆదెమ్మ ఇటీవల



కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. దంపూరు గ్రామంలోనే వారి కుటుంబ సభ్యులను కోవూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించి, ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం రామతీర్థం గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, దాసరి కరుణాకర్ యొక్క తల్లి దాసరి వెంకటరమణమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా రామతీర్థం గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు గుబ్బ రాధకృష్ణ సోదరుడు గుబ్బ ప్రసాద్ రావు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. వారి ఇరువుర కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మృతి చెందిన వ్యక్తుల చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి, రామచంద్రపురం సర్పంచ్ కర్పింగారి శీనయ్య, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు బుచ్చింగారి తిరుపతయ్య, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోనే గుంతకల్లు నియోజకవర్గంని
# ఉత్తమ నియోజకవర్గంగా నిలుపుదాం

:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 09 సూర్య న్యూస్ :** పట్టణం లో ఆర్డిఓ కార్యాలయం నందు నిర్వహించిన కాన్స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు



గుమ్మనూరు నారాయణ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 కార్యక్రమం చేపట్టి భవిష్యత్ లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ఆలోచిస్తున్నారు. అదే విదంగా గుంతకల్లు నియోజకవర్గం లో కూడా మూడు మండలాలలో ప్రధాన సమస్యలను పరిష్కరించి రాబోయే 15 సంవత్సరాలు నియోజకవర్గం అభివృద్ధి పనులు గురించి చర్చించుకున్నామని అధికారులకు అందరు బాగా పనిచేసి మన జిల్లాలోనే గుంతకల్లు నియోజకవర్గంని అగ్రగామీగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధులు పదు నాలుగు లక్షలు గోల్ మాల్

**హిందూపురం జూన్09సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని లేపాక్షి మండల పరిషత్ నిధులు గోల్ మాల్ అయినట్లు మండల పరిషత్ సభ్యులు బహిరంగంగా ఆరోపిస్తు న్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎంపీడీఓ గతం లొ కాళ్యాణదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట




మండల పరిషత్ లొ కూడా 11లక్షలు నిధులు గోల్ మాల్ జరిగింది. ఈ విషయం పై ప్రస్తుతం విచారణ జరుతున్నది, అయితే ఈ మధ్య కాలం లొ లేపాక్షి లొ కూడా 14లక్షలు నిధులు దుర్వినియోగం అయినట్లు ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. మండల పరిషత్ సభ్యులకు తెలియకుండా నిధులు డ్రా చేయడం వెనుక పెద్దలహస్తం ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఈ విషయం పై కాలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

# కలెక్టర్ చేత గీతాంజలి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానం

### షైనింగ్ స్టార్ అవార్డుతో విద్యార్థులల్లో స్ఫూర్తినింపింది - కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి

### విజ్ఞానం ఎక్కడుంటుందో..విజేతలు అక్కడుంటారు..హెచ్. ఎం స్వాతి రెడ్డి .... ఈ ఆనంద క్షణాలు మరువలేనివి - రెడ్డి చంద్రిక, రీత్విక శ్రీ సాయి

**చిన్నగొట్టిగల్లు జూన్ 09సూర్య న్యూస్:** ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో వెలువడిన పదో తరగతి ఫలితాలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డుల పురష్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించింది .తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతులు మీదుగా భాకారాపేట గీతాంజలి పాఠశాల విద్యార్థులైన రెడ్డి చంద్రిక, రీత్విక శ్రీ సాయి లకు ప్రతిభా అవార్డు లతో పాటు పారితోషకం,మెడల్స్ లను అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న షైనింగ్ స్టార్ అవార్డులుతో విద్యార్థులను ప్రోత్సహించడంతో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఆసక్తిని పెంపొందించిందన్నారు. విద్యను సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ కోసం విద్యను సాధించాలని కోరారు.






గీతాంజలి హై స్కూల్ హెచ్. యం స్వాతి రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానం ఉన్నచోటే విజేతలుగా అక్కడే నిలుస్తారని ప్రస్థావించారు. 100% ఉత్తీర్ణతతో 12మంది 500మార్కులు కు పైగా సాధించిన ఘనత చిన్నగొట్టిగల్లు మండలంలోనే గీతాంజలి పాఠశాలకు దక్కడం గర్వకారణమన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు ప్రతిభ అవార్డులను అందుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని గీతాంజలి పాఠశాల సజీవంగా నిలిపిందన్నారు. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, విద్యతో తమ కలలను సాకారం చేసుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

### జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను ప్రారంభించిన...
## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల జూన్ 09 సూర్య న్యూస్:** స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం విజయవాడ నుండి స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ లో వర్చువల్ విధానంలో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలలో ప్రారంభించిన అనంతరం కలెక్టరేట్ లోని జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించడం జరుగుతుందని మంత్రికి వివరించారు. ఇందుకు గాను ప్రతి నియోజకవర్గంలో, ప్రతి జిల్లాలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యాలయంలో ఐదు మంది సచివాలయ సిబ్బంది చొప్పున ఏడు నియోజకవర్గాల్లో 35 మంది, జిల్లా కేంద్రంలో ఐదు మంది చొప్పున పనిచేయడానికి సుమారుగా 40 మంది సచివాలయ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా, నియోజకవర్గాలలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం 10లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా దాదాపు 293 రకాల సేవలు వినియోగంలోకి వస్తాయని మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, సిపిఓ వేణుగోపాల్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జిల్లా సమగ్రాభివృద్ధి కోసం...
## జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ అమలు

**అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ అమలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్**





**కర్నూలు జూన్ 09సూర్య న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోందని, అలాగే అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 26 జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను, 175 నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని మంత్రి, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని సీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని మంత్రి ఫిజికల్ గా ప్రారంభించారు.. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ అమలులో భాగంగా ఈ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనం లో
## భాగం చేసుకోవాలి

**: జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య**






**కర్నూలు జూన్09 సూర్య న్యూస్:** ప్రజలు యోగాను తమ దైనందిన జీవనం లో భాగంగా చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు.యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో యోగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రంగోలి, వ్యాసరచన, వకృత్వ, యోగా పోటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు యోగ పట్ల మంచి అవగాహనతో ఉన్నారని, యోగాను ప్రాక్టీస్ చేస్తూ ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకో వడానికి యోగా కార్యక్రమాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, యోగాతో రోగాలు దూరం, యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది, యోగా ద్వారా ఆరోగ్యం ఆనందం పొందండి అని ర్యాలీలో ప్రజలు నినాదాలు చేస్తూ మరియు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్నారు.ర్యాలీ లో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి టి సి శాంత కుమారి,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిఎంహెచ్ఓ శాంతి కల, హౌసింగ్ పీడీ చిరంజీవి, డి సి ఓ రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి,వెంకటరమణయ్య డ్వామా పిడి, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ ,మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, మెప్మా, ఫారెస్ట్ అధికారులు డి ఆర్ డి ఎ ,మెప్మా ఆర్పీలు, సివోలు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# విజన్ - 2047 ద్వారా ఆలూరు అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

**వీడియో కాన్ఫరెన్స్ లో ఆలూరు అభివృద్ధిపై సమీక్షించిన తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**






**ఆలూరు (రూరల్) జూన్ 09 సూర్య న్యూస్:** విజన్ 2047 ద్వారా ఆలూరు అభివృద్ధికి నూతన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తున్నట్లు ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రభుత్వ ఆయా శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్నారని భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 247ను చేపట్టడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వ అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో ఆలూరు అభివృద్ధి కోసం ప్రణాళికలను యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా వివిధ శాఖల అధికారులకు అందజేశామన్నారు. ఆలూరు అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలను ఏర్పాటు చేశామని, వాటి అమలుకు కూడా సాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విజన్ ఆక్షన్ ప్లాన్ యూనిట్ స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో సచివాలయ ఉద్యోగులు ఇతర ప్రభుత్వ అధికారులు మరియు ఆలూరు పట్టణ మండల టిడిపి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


### కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
## అక్రమం అన్యాయం

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**దేవనకొండ జూన్09సూర్య న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డిఅన్నారు.కొమ్మినేని అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు సోమవారం ఆయన తన కార్యాలయంలో మీడి యాతో మాట్లాడారు.సాక్షి మీడియా వేదికగా కేఎస్ఆర్ లైవ్ షో ద్వారా ప్రజల సమస్యలను కొమ్మినేని వెలుగులోకి తీసుకువస్తున్నారని తెలిపారు.18 సంవత్సరాలుగా అనేక టీవీ ఛానల్లో పనిచేసిన అనుభవం ఉన్న జర్నలిస్టుగా రెండు తెలుగు రాష్ట్రాలలో సుపరిచితుడు, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కొమ్మినేనిని అరెస్టు చేయించారని మండిపడ్డారు.లైవ్ డిబెట్లో కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే.. కొమ్మినేనిని అరెస్ట్ చేయడం ఏంటి? అని ప్రశ్నించారు. సాక్షి టీవీ డిబేట్లో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను సాక్షి టీవీ, వైయస్ఆర్సీపీ ఖండించడమే కాకుండా తీవ్ర అభ్యంతరం తెలిపిందని గుర్తు చేశారు. కానీ చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనను వాడుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ సాక్షి మీడియా పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఏపీలో పత్రికా స్వేచ్ఛ లేదా? మీడియా గొంతు నొక్కటమే చంద్రబాబు లక్ష్యమా? అని నిలదీశారు.మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు కొమ్మినేని విషయం లో ఆగమేఘాలపై స్పందించడం కుట్రలో భాగమే అన్నారు.

### 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు
## వర్చువల్గా ప్రారంభించిన సీఎం





**నంద్యాల జూన్ 09 సూర్య న్యూస్:** జిల్లా నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు,అధికారులతో విజన్ అమలుపై చర్చించారు.కలెక్టెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ జిల్లా ప్రణాళిక అధికారి వేణుగోపాల్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

### మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కురువ మల్లయ్య
## ప్రమాణస్వీకారం

**ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం**





**ఎమ్మిగనూరు జూన్ 09 సూర్య న్యూస్:** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ వాల్మీకి ఆంజనేయులతో పాటు డైరెక్టర్లను మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరు ఎంత పని చేశారో అవన్నీ గుర్తు పెట్టుకొని అందరి అభిప్రాయం అందరికీ పదవులు ఇస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అనేక పదవులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. బీసీలకు బివి మోహన్ రెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ అగ్రస్థానం లో నిలబెడుతుందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాద యాత్రలో చూసిన ఈ మార్కెట్ అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఆదేశించారని. ఈ నూతన పాలకవర్గంలో అన్ని కులాలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఈ మార్కెట్ యార్డ్ కు ఎంతో చరిత్ర కలిగి ఉందని నూతన పాలకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కల్పించడం జరిగింది తెలిపారు. కర్నూల్ పార్లమెంట్ పరిధిలో బీసీలకు మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి పైకి తీసుకొచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపెద్ద వేశారని, టీడీపీలో అందరికీ పదవులు సొంతం అని ఎమ్మెల్యే బీవీ నిరూపించారన్నారు. ఆదోని మార్కెట్ తర్వాత ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ గా పేరు గాంచింది. చైర్మన్ మల్లయ్య రైతు గా ఉన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రైతులు బాగుంటారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి.. వైసీపీ వాళ్లు వర్షాలు రావని చేపిన వాళ్లు ఏమి అంటారుని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ హయాంలో ఎవరి ఆస్తి ఎక్కడో తెలియని పరిస్థితి. సీబీన్ హయాంలో భద్రత ఉందన్నారు. జగన్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కేవలం బటన్ నొక్కడం తప్ప.. ఏమి చేయలేదు. చంద్రబాబును గౌరవించి రాష్ట్రాన్ని పెట్టుబడులు పెడుతున్నారు. బీవీ టెక్స్ టైల్ మూలాన పడిన తీసుకొచ్చారు. గుండ్రవుల ప్రాజెక్టు పూర్తి అయితే రైతులకు ఇబ్బందులు ఉండవు. మోహన్ రెడ్డి ప్రతి వీధిని అభివృద్ధి చేశారు. టీడీపీలో పని చేసిన వారికి పదవులు ఖచ్చితంగా ఇచ్చి న్యాయం చేస్తుంది. బీవీని నమ్ముకున్న వారిని న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

# ర్యాలీ గ్రామంలో బాబోయ్ నరకం డ్రైనేజీ గొయ్యి

**ప్రమాదం జరిగితే గాని పట్టించుకోని సంబంధిత అధికారులు...జనవాసాల మధ్య ఎన్నాళ్ళనుండో విరిగిపోయి ఉన్న డ్రైనేజీ మూత**




**కోనసీమ /ఆత్రేయపురం జూన్ 09 సూర్య న్యూస్ :** ప్రమాదం జరిగితే గాని గుర్తించని విధంగా తయారైంది. అని ర్యాలీ గ్రామం అని ప్రజలు వాపోతున్నారు. మండలం మేజర్ పంచాయతీ అయినా ర్యాలీ గ్రామంలో ప్రమాద నరకం గొయ్యిలు దర్శనమిస్తున్నాయి. నటరాజ సప్లై గంగాధరం ఇంటి దగ్గరలో డ్రైనేజీ పై ఎన్నాళ్ళు నుండో డ్రైనేజీ మూత విరిగి పోయి, ప్రమాదాలకు నిలయంగా మారింది. దీనికి తోడు జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి మంచినీటి కుళాయిలు గోతులు తీసి అసంపూర్త పనులు చేసి వదిలేయడంతో డ్రైనేజీ గొయ్యి పది అడుగుల దూరంలో ఇంకో గొయ్యి ఏర్పడింది. అలాగే అదే ప్లేస్ లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కొత్త ట్రాన్స్ఫర్ నిర్వహించడానికి పనులు చేపట్టి, తిరిగి ఇంకొక చోట వేయడంతో, ఎక్కడ మట్టి అక్కడ వదిలేసి అసంపూర్తి పనులు చేసి వదిలేసారు. ఇలా చేయడం వల్ల వర్షాలు పడితే నీరు మోకాళ్ళ లోతు నిలబడి ప్రమాదాలకు కారణం అవుతుందని రోడ్డు మార్గాన వెళ్లే వారు చెప్తున్నారు. అయితే ఇదే మార్గాన పంచాయతీ అధికారులు వెళుతూ వస్తూ ఉంటారు. వారు కూడా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ఆ మార్గన వెళ్లే డప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు వాపోతున్నారు.ఇలా రోడ్డు మధ్య గొయ్యలు ప్రమాదాలు, గాయాలు, మరణాలకు కారణమవుతాయి అని పలువురు వివరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో, గొయ్యల వల్ల వాహనాలకు నష్టం కూడా జరుగుతుందంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో, లేదా తక్కువ వెలుతురు ఉన్నప్పుడు, గొయ్యలను గుర్తించడం కష్టమవుతుంది, ఫలితంగా ప్రమాదాలు సంభవిస్తాయి. గొయ్యలో పడి వాహనం తలక్రిందులుగా తిరిగితే, ప్రయాణికులకు గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో, గొయ్యల వల్ల ప్రమాదాలు జరిగి, మరణాలు కూడా సంభవిస్తాయి.రోడ్డు మధ్య గొయ్యల వల్ల జరిగిన ప్రమాదాలు, వాటి వల్ల కలిగిన నష్టాలు అంతా ఇంతా కాదు అని, ఇప్పటికైనా పంచాయితీ అధికారులు, పట్టించుకుని మరమ్మత్తుల పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.